# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 41, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 30 - ఏప్రిల్ - 2025


## పహెల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ పై భారత్ ఆంక్షలు




న్యూఢిల్లీ : పహెల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఇలాంటి సమయంలో పాక్ ను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు భారత్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న పాక్ కు ఎగుమతి చేసే ఔషధాలు, ఫార్మా ఉత్పత్తుల వివరాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సేకరిస్తోంది. ఆ వివరాలను అత్యవసరంగా మిగతా..2లో

## ఎగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి




- నివేదికను బహిర్గతం చేయబోమని స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- నివేదికను వీధి చర్చల అంశంగా మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్య
- వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘన ఆందోళనలను పరిశీలించే అవకాశం ఉందని సూచన
- జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ

## కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ విజయం.. ప్రధాని మోడీ ఆసక్తికర ట్వీట్



న్యూఢిల్లీ : కెనడాలో జరిగిన ఎన్నికల్లో మార్క్ కార్నీ నేతృత్వంలోని లిబరల్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించి..మళ్లీ అధికారంలోకి వచ్చింది. వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రాగా ఈ ఎన్నికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క వాణిజ్య యుద్ధం, కెనడా పై ఆర్థిక ఒత్తిడి బెదిరింపుల నేపథ్యంలో జరిగాయి. మిగతా..2లో

## పనికిమాలిన దేశాలు చేసే చర్యలకు సమాధానం చెప్పాలి: పహల్గామ్ ఉగ్రదాడిపై కొండా సురేఖ




- పహల్గామ్ ఉగ్రదాడిపై మంత్రి కొండా సురేఖ తీవ్ర స్పందన
- సంగారెడ్డి జిల్లా కార్యక్రమంలో ఘటనను ఖండించిన మంత్రి
- ప్రతి భారతీయుడు దేశ రక్షణకు సిద్ధంగా ఉండాలని పిలుపు
- దేశం పిలిస్తే ప్రాణాలు అర్పించేందుకు సిద్ధమన్న ఓ మాజీ సైనికుడి వ్యాఖ్యలను గుర్తు చేసిన మంత్రి

# మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు

- మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హోటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన



హైదరాబాద్ : ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు మిగతా..2లో

## ఎన్డీఎస్ఏ రిపోర్టునే కించపరుస్తారా? బీఆర్ఎస్ పై మంత్రి ఉత్తమ్ సీరియస్



- చట్టబద్ధమైన ఎన్డీఎస్ ను కించపరిచేలా బీఆర్ఎస్ నేతలు వికృతమైన, వికారమైన విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- ఆపరేషన్ అండర్ మెయింటెనెన్స్ లోపాలతో మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని ఎన్డీఎస్ఏ రిపోర్టు స్పష్టం చేసింది

హైదరాబాద్ : : గత ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్, నిర్మాణంలో సీరియస్ లోపాలు ఉన్నాయని అందువల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టమైన రిపోర్టు ఇచ్చిన తర్వాత రాజకీయ జీవితంలో ఉన్న ఎవరైనా సిగ్గుతో తలదించుకుని క్షమాపణలు చెప్పాల్సింది పోయి అసలు ఎన్డీఎస్ఏ రిపోర్టునే బీఆర్ఎస్ తప్పుబడుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా..2లో



## వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు

అమరావతి : వివేకానంద రెడ్డి హత్య కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలుకు సమయం కావాలని అవినాశ్ తరపు న్యాయవాదులు కోరారు. ఈ అభ్యర్థనను ధర్మాసనం అనుకూలంగా తీసుకుంది.జస్టిస్ సంజీవ్ ఖన్నా మిగతా..2లో

## పాక్ రక్షణ మంత్రి ఎక్స్ అకౌంట్ ను నిలిపివేసిన భారత ప్రభుత్వం




న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ, భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్‌కు చెందిన అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాను భారత్‌లో నిలిపివేసింది.

## కలుసుకోనున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

అమరావతి : తెలుగు రాష్ట్రాల సీఎంలు మరోసారి కలుసుకోనున్నారు. ప్రజాభవన్ వేదికగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. వారి మధ్య దాదాపు గంటన్నరకు పైగా సమావేశం కొనసాగింది. ఆ మీటింగులో విభజన చట్టంలో ఆస్తులు, అప్పులపై ముఖ్యమంత్రులు చర్చించారు. ఏపీ నుంచి చంద్రబాబుతో పాటు మంత్రులు కందుల దుర్గేష్, సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. అయితే ఈసారి మాత్రం ఓ వివాహ వేడుకలో సీఎంలు ఇద్దరు కలుసుకోబోతున్నట్టు తెలుస్తోంది. రేపు ( ఏప్రిల్ 30వ తేదీన ) తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహం జరగనుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.



# పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

- వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశం
- పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ
- ప్రతిపక్షంలో చురుకైన పాత్ర పోషించాలని నేతలకు పిలుపు

అమరావతి : వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు.



## ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ



- పార్లమెంట్ ప్రత్యేక సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని కోరిన రాహుల్
- దాడి బాధితులకు నివాళి, భవిష్యత్ చర్యలపై చర్చకు పిలుపు
- ఉగ్రవాదంపై దేశం ఐక్యత చాటాలని లేఖలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంయుక్తంగా ఈ లేఖను పంపారు. పహల్గామ్ దాడి పరిణామాలపై చర్చించేందుకు వీలైనంత త్వరగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు మిగతా..2లో


# అలా మాట్లాడితే... పాకిస్థాన్‌కే వెళ్లిపోండి

- పహల్గామ్ దాడి నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు
- మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్న పవన్
- అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలన్న జనసేనాని
- ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్న డిప్యూటీ సీఎం



అమరావతి : : కొంతమంది నాయకులు ఇక్కడ కూర్చొని పాకిస్తాన్ %?ను ప్రేమిస్తామని చెబుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మీకంత ప్రేమ ఉంటే పాకిస్తాన్? వెళ్లిపోండని హితవు పలికారు. మంగళగిరి ఎన్?కన్వెన్షన్?లో పహల్గాం అమరులకు నివాళి కార్యక్రమంలో మిగతా..2లో

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం



- ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ ఏడాది పొడిగింపు
- 2026 మార్చి 30 వరకు కొనసాగింపునకు ప్రభుత్వం నిర్ణయం
- ఆర్థిక శాఖ అనుమతితో నియామకం అయిన వారికే వర్తింపు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ మిగతా..2లో

## కేసీఆర్ దుఃఖం దేనికి? అధికారం పోయిందనా లేక నీ అవినీతి బయటపడుతోందనా?: పొంగులేటి



హైదరాబాద్ : తప్పు చేసింది కాబట్టే రెండు సార్లు అవకాశం ఇచ్చిన ప్రజలే మూడోసారి బీఆర్ఎస్ కు వాతలు పెట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దుఃఖం వస్తోందని పదే పదే అంటున్నారని మిగతా..2లో

శుభోదయం
బుధవారం - 30 - ఏప్రిల్ - 2025

## పాక్ రక్షణ మంత్రి ఎక్స్ అకౌంట్ ను నిలిపివేసిన భారత ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

పంపాలని ఫార్మా ఎక్స్‌పోర్ట్ బాడీ ఫార్మెక్సిల్‌ను కోరింది. "మేం పాక్ కు ఎగుమతి చేస్తున్న ఫార్మా ఉత్పత్తుల డేటాను కోరాం. ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఫార్మెక్సిల్) ఆ దిశగా పనిచేస్తోంది. త్వరలో వివరాలు పంపనుంది" అని ఓ సీనియర్ అధికారి మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. భారత ఫార్మా ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న 219 దేశాల్లో పాక్ 38వ స్థానంలో ఉంది. అయితే, ఈ వాణిజ్య సంబంధాలను భారత్ తెంచుకోవడం ద్వారా పాక్‌పై తీవ్ర ప్రభావం పడనున్నట్లు మరో అధికారి అంచనా వేశారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినడం ఇదే తొలిసారి కాదు. బాలాకోట్ వైమానిక దాడులు, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కూడా ఈ పరిస్థితులు కనిపించాయి.

ఎలక్ట్రానిక్ వస్తువులపైనా..

మరోవైపు, పాకిస్థాన్‌కు ఎలక్ట్రానిక్స్, ఈ-కామర్స్ వస్తువుల ఎగుమతిని పరిమితం చేయాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంక్షలు విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. భారత్-పాక్ మధ్య వాణిజ్యం నేరుగా లేదు. కానీ, యూఏఈ, శ్రీలంక, సింగపూర్ వంటి దేశాల నుంచి భారత్ వస్తువులు పాక్‌కు చేరుతుంటాయి. వాటిలో బంగారం, విలువైన రంగురాళ్లు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్ ఉత్పత్తులు ఉన్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ డేటా ప్రకారం.. ఈ థర్డ్ కంట్రీస్ ద్వారా పది బిలియన్ డాలర్లకుపైగా విలువైన భారత వస్తువులు దాయాదికి ఎగుమతి అవుతున్నాయి. అయితే, వాటిపైనా భారత్ ఆంక్షలు విధిస్తే.. పాక్ పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారనుంది.

## ఎగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి

న్యూఢిల్లీ : పెగాసస్ స్పైవేర్ వివాదంపై సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన సున్నితమైన అంశాలున్నందున ఈ నివేదికను బయటపెట్టలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.దేశ భద్రతకు సంబంధించిన నివేదికలోని అంశాలను బహిరంగ చర్చకు పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. "దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన ఏ నివేదికనూ మేం బహిర్గతం చేయబోం. అటువంటి నివేదికలను వీధి చర్చల పత్రంగా మార్చకూడదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పెగాసస్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఇదే సమయంలో వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘనకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించే విషయాన్ని పరిశీలించవచ్చని ధర్మాసనం సూచనప్రాయంగా తెలిపింది. గోప్యతా హక్కుకు భంగం వాటిల్లిందని భావించే వ్యక్తుల నిర్దిష్ట కేసులను పరిశీలించే అవకాశం ఉందని సంకేతాలిచ్చింది. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఫిర్యాదులను వినేందుకు సుప్రీంకోర్టు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెగాసస్ వ్యవహారంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సాంకేతిక నిపుణుల కమిటీని గతంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ నివేదికను సమర్పించినప్పటికీ, దానిలోని అంశాలను గోప్యంగా ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది.

## కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ విజయం.. ప్రధాని మోడీ ఆసక్తికర ట్వీట్

మొదటి పేజి తరువాయి

మార్క్ కార్నీ, మాజీ బ్యాంక్ ఆఫ్ కెనడా గవర్నర్, జస్టిన్ ట్రూడో రాజీనామా తర్వాత మార్చి 2025 లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అతను ట్రంప్‌కు వ్యతిరేకంగా జాతీయవాద సందేశంతో ప్రచారం చేసి విజయం సాధించారు. కాగా మార్క్ కార్నీ విజయం పై భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. అందులో.. "కెనడా ప్రధానమంత్రిగా మార్క్ కార్నీ ఎన్నికైనందుకు, విజయం సాధించిన లిబరల్ పార్టీకి అభినందనలు. భారతదేశం, కెనడా ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, చట్ట పాలన పట్ల దృఢమైన నిబద్ధత, శక్తివంతమైన ప్రజల మధ్య సంబంధాలతో కట్టుబడి ఉన్నాయి. మా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, మా ప్రజలకు మరిన్ని అవకాశాలను తెరవడానికి మీతో కలిసి పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను." అని ప్రధాని మోడీ తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

## పనికిమాలిన దేశాలు చేసే చర్యలకు సమాధానం చెప్పాలి

హైదరాబాద్ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ దాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల హేయమైన చర్యలకు తగిన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. "పనికిమాలిన దేశాలు చేసే హేయమైన చర్యలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఇది" అని ఆమె వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం ప్రతి ఒక్క భారతీయుడు నడుం బిగించి, ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం ప్రతి పౌరుడూ ఒక సైనికుడిలా నిలబడాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఒక మాజీ సైనికుడి మాటలను గుర్తుచేశారు. "దేశం పిలిస్తే మేము రెక్కలు కట్టుకొని వచ్చి ప్రాణాలు అర్పించేందుకు సిద్ధం" అని ఒక మాజీ సైనికుడు చెప్పారని ఆమె వెల్లడించారు. ఇలాంటి యోధులకు దేశ ప్రజలందరూ అండగా నిలవాలని, ఉగ్రవాదంపై పోరాటంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

## వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు

మొదటి పేజి తరువాయి

నేతృత్వంలోని ధర్మాసనం కేసు విచారణను జులై చివరి వారం వరకు వాయిదా వేసింది. తన పదవీకాలం అప్పటికి ముగియనుండటంతో, ఈ కేసును ఇతర ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచించారు.విచారణ సమయంలో ఏపీ ప్రభుత్వం కీలక అంశాలను కోర్టుకు సమర్పించింది. తాజా దర్యాప్తు వివరాలతో కూడిన నివేదికను కోర్టులో ప్రవేశపెట్టింది. ఇందులో, వివేకానంద కుమార్తె సునీతా రెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు కక్షసాధింపు చర్యగా అభివర్ణించింది.ప్రభుత్వం వాదన ప్రకారం, ఈ కేసును కావాలనే అవినాశ్ రెడ్డి బనాయించారని ఆరోపించారు. పోలీసు అధికారులను వాడుకుని తప్పుదారి పట్టించారని పేర్కొన్నారు.అవినాశ్ బెయిల్‌పై బయట ఉంటే, సాక్షులపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని వాదించారు. అలాగే, ఆయన సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు.సునీతా తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టులో కీలక వాదనలు వినిపించారు. 'ఇప్పటికే కొన్ని ఉదాహరణలు ఉన్నాయి, ఆయన బెయిల్‌లో ఉండటంతో విచారణకు అంతరాయం ఏర్పడుతోంది,' అని చెప్పారు.ఆయన వెంటనే బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరారు. ప్రభుత్వ న్యాయవాదులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కోర్టు ఈ వాదనల్ని దృష్టిలో పెట్టుకుంది.ఇరుపక్షాల వాదనలు నమోదు చేసిన ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇది జులై చివరి వారంలో జరుగనుంది.

## పాక్ రక్షణ మంత్రి ఎక్స్ అకౌంట్ ను నిలిపివేసిన భారత ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ప్రాధాన్యతను సంతరించుకుంది. ఐదు రోజుల క్రితమే పాకిస్తాన్ ప్రభుత్వానికి చెందిన అధికారిక ఎక్స్ ఖాతా ను కూడా చట్టపరమైన అభ్యర్థన మేరకు భారత్‌లో నిరోధించిన విషయం తెలిసిందే. తాజాగా రక్షణ మంత్రి ఖాతాను కూడా నిలిపివేయడం ద్వారా భారత్ తన వైఖరిని మరింత స్పష్టం చేసింది. అంతకుముందు సోమవారం, భారత్‌ను లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే, మత విద్వేషాలను ప్రేరేపించే కంటెంట్, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయన్న ఆరోపణలపై 16 పాకిస్తానీ యూట్యూబ్ ఛానెళ్లపై భారత ప్రభుత్వం నిషేధం విధించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సు మేరకు ఈ చర్య తీసుకున్నారు. నిషేధానికి గురైన వాటిలో డాన్ న్యూస్, ఏఆర్‌వై న్యూస్, జియో న్యూస్, సమా టీవీ వంటి ప్రముఖ వార్తా సంస్థలతో పాటు, పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ వంటి వ్యక్తుల ఛానెళ్లు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా, పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ గత వారం చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఇస్లామాబాద్ గతంలో ఉగ్రవాద గ్రూపులకు నిధులు సమకూర్చి, మద్దతు ఇచ్చిందని ఆయన అంగీకరించినట్లుగా ఉన్న ఒక వీడియో క్లిప్ వైరల్ అయింది. "మేము సుమారు 3 దశాబ్దాల పాటు అమెరికా కోసం... బ్రిటన్‌తో సహా పశ్చిమ దేశాల కోసం ఈ మురికి పని చేశాం... అది పొరపాటు, దానివల్ల మేము నష్టపోయాం" అని ఆయన అన్నట్లు ఆ వీడియోలో ఉంది. "సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో, ఆ తర్వాత 9/11 అనంతర యుద్ధంలో మేము చేరకుండా ఉంటే, పాకిస్తాన్ చరిత్ర నిష్కళంకమైనదిగా ఉండేది" అని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అదే సమయంలో, భారత్ ఏదైనా దాడికి పాల్పడితే అది ఇరు అణ్వస్త్ర దేశాల మధ్య పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయవచ్చని ఆసిఫ్ హెచ్చరించినట్లు డాన్ పత్రిక పేర్కొంది. "ఒకవేళ పూర్తిస్థాయి దాడి లేదా అలాంటిదేదైనా జరిగితే, అప్పుడు స్పష్టంగా పూర్తిస్థాయి యుద్ధం ఉంటుంది" అని ఆసిఫ్ స్కై న్యూస్‌తో చెప్పినట్లు ఆ పత్రిక నివేదించింది. పూర్తిస్థాయి సంఘర్షణ ప్రమాదం గురించి ప్రపంచం ఆందోళన చెందాలని ఆయన సూచించారు. పహల్గామ్ దాడిలో పాకిస్తాన్ ప్రమేయం ఉందన్న ఆరోపణలను ఖవాజా ఆసిఫ్ తోసిపుచ్చారు. "ఢిల్లీ నుంచి వచ్చిన ప్రతిస్పందన ఆశ్చర్యం కలిగించలేదు... ఏదో ఒక సంక్షోభాన్ని సృష్టించేందుకే ఇదంతా పన్నారు," అని ఆయన ఆరోపించారు. దాడికి పాల్పడినట్లు చెబుతున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే సంస్థ విశ్వసనీయతను కూడా ఆయన ప్రశ్నించారు. "ఆ సంస్థ పేరు నేనెప్పుడూ వినలేదు" అని ఆసిఫ్ అన్నట్లు సమాచారం.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న అనేక మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీకాలం ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో, వారి సర్వీసులను 2026 మార్చి 30వ తేదీ వరకు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్య దర్శి పియూష్ కుమార్ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే, ఈ సేవల పొడిగింపునకు ప్రభు త్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. గతంలో ఆర్థిక శాఖ ముందస్తు అనుమతితో నియమితులైన కాం ట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే ఈ పొడిగింపు ప్రయోజనం వర్తిస్తుందని ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిబం ధన పరిధిలోకి రాని వారికి ఈ పొడిగింపు వర్తించదు. అంతేకాకుండా, భవిష్యత్తులో కొత్తగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియ మించుకోవాలంటే, తప్పనిసరిగా ముందుగా ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా కొత్త కాంట్రాక్ట్ నియామకాలు చేపట్టరాదని తెలి పింది.

# మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు

మొదటి పేజి తరువాయి

వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మిస్ వరల్డ్ 2025 పోటీలు తెలంగాణ మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జరుగుతాయి.

ప్రణాళిక సిద్ధం చేయండి..

'పోటీల్లో పాల్గొనడానికి వచ్చేవారు..

తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలి. మిస్ వరల్డ్-2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలి' అని సీఎం ఆదేశించారు.,ముఖ్యమైన తేదీలు.. వివరాలు.. :- గ్రాండ్ ఫినాలే: మే 31, 2025, హైటెక్స్



ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్.,మిస్ వరల్డ్ టాప్ మోడల్ %d% ఫ్యాషన్ ఫైనల్: మే 24, 2025, హైటెక్స్,నగలు, ముత్యాల ఫ్యాషన్ షో: మే 25, 2025, హైటెక్స్,గాలా డిన్నర్: మే 26, 2025, బ్రిటిష్ రెసిడెన్సీ/తాజ్ ఫలక్‌నుమా.,ప్రారంభ వేడుక: మే 10, 2025, గచ్చిబౌలి, ఇండోర్ స్టేడియం.,మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్: మే 17, 2025, గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం.,ఖండాంతర ఫైనల్స్: మే 20-21, 2025, టి-హబ్.,మిస్ వరల్డ్ టాలెంట్ ఫైనల్: మే 22, 2025, శిల్పకళా వేదిక.,హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ ఫైనల్: మే 23, 2025, ఐఎస్‌బీ.,

విస్తృత ఏర్పాట్లు..ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటక శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించి, రాబోయే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని కళలు, సంస్కృతి, చారిత్రక ప్రదేశాలను వారికి పరిచయం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ముఖ్యంగా, ఈ పోటీల ద్వారా తెలంగాణ పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులు తెలంగాణ వైపు ఆకర్షితులవుతారని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ప్రత్యేక కార్యక్రమాలు..

ఈ పోటీలలో భాగంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్‌లో స్వాగత విందు వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. పోటీదారులు రామప్ప దేవాలయం, యాదగిరిగుట్ట దేవాలయం, పోచంపల్లి వంటి వివిధ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు. తెలంగాణ చేనేత, కళాకృతులను ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేయడానికి దాదాపు 3 వేల అంతర్జాతీయ మీడియా సంస్థలు వస్తాయని అంచనా.

# అలా మాట్లాడితే... పాకిస్థాన్‌కే వెళ్లిపోండి

మొదటి పేజి తరువాయి

పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ఉగ్రదాడి మృతులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా చెబుతున్నవారంతా కాంగ్రెస్?నాయకులన్నారు. వీరిలో కొంతమంది ఎమ్మెల్సీలు కూడా ఉన్నారని తెలిపారు. దక్షిణాదిలో కూడా కొంతమంది ఇదే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్?లోనే విబేధాలున్నాయని అన్నారు. భారత్?దేశంపై దాడి జరిగినపుడు ఇటువైపు నిలబడాలి తప్ప పాకిస్తాన్?వైపున నిలబడతామని చెప్పడం ఏంటన్నారు. ఇదేం సెక్యులరిజం అని ప్రశ్నించారు. దీనిని ఎవరూ ఒప్పుకోరని అన్నారు. ప్రాణాలు పోతే తిరిగి వస్తాయా అన్నారు. కశ్మీర్?లోని పహల్గాంలో ఉగ్ర మూకలు మతం అడగి మరీక్ష ఊచకోత కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో భద్రత అత్యంత ముఖ్యం అన్నారు. మతపరంగా దాడి జరిగితే చెప్పడానికి భయం ఎందుకని ప్రశ్నించారు. చనిపోయిన 26 మందిలో 25 మంది హిందువులు అని, ఒకరు మాత్రమే ముస్లిం అని తెలిపారు. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని తెలుసుకుని కాల్పులు జరిపారన్నారు.

ఎంతో నమ్మకంతో కాశ్మీర్?పర్యటను వెళ్లారని తెలిపారు. భవిష్యత్?లో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండాలన్నారు. కాశ్మీర్?లో రాష్ట్రపతి పాలన ఉన్నపుడు ప్రశాంతంగా ఉందన్నారు. ఇకపై ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. షికారుకు వచ్చినట్లు వచ్చి మనుషులను చంపారని తెలిపారు. సరిహద్దులను సక్రమంగా చూసుకోకపోతే ఇటువంటి ఘటనలే జరుగుతాయన్నారు. అమాయకులను అత్యంత దారుణంగా చంపారని ఆదేవన వ్యక్తం చేశారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కలచి వేసిందన్నారు.



నిరాయుధులతో యుద్ధం చేయకూడదన్నారు. ఒక వాస్తవాన్ని వాస్తవంగా మాట్లాడాలన్నారు. ఉగ్రవాదులు హిందువులను టార్గెట్?చేసి చంపడం సత్యం అన్నారు. హిందువులకు ఇది ఒకటే దేశమన్నారు. ఇక్కడ కూడా టార్గెట్?చేసి చంపితే ఎక్కడికి పోవాలన్నారు. నిత్యం మోదీని విమర్శించే నాయకులు కూడా ఒక్కటయ్యారని తెలిపారు. సత్యాన్ని మాట్లాడడానికి శక్తి, ధైర్యం కావాలన్నారు. ఈ దేశానికి మత సామరస్యం అవసరం అన్నారు. ముస్లింలకు ఏదైనా ఇబ్బంది వస్తే మొట్టమొదట మాట్లాడేది నేనే అన్నారు. మన దేశానికి సహనం ఎక్కువైపోయిందన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కోవడం ధైర్యంతో కూడుకున్న పని అన్నారు.

## కలుసుకోనున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

మొదటి పేజి తరువాయి

వధూవరులను ఆశీర్వదించి తిరిగి హైదరాబాద్ రానున్నారు. గత వారం హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని.. తన కుమారుడు పెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. మరోవైపు ఈ వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో అటు రాజకీయాల పరంగా.. ఇటు పర్సనల్ గా కూడా వీరి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఏపీలో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో రేవంత్ పని చేశారు. ఆ సమయంలోనే దేవినేని ఉమాతో ఆయన సన్నిహితంగా ఉండేవారు. ఇక పార్టీ మారి సీఎం అయిన తర్వాత కూడా వారి మధ్య అవినాభావ సంబంధం ఉందని సన్నిహితులు చెబుతున్నారు. దీంతో మిత్రుడి ఆహ్వానం మేరకు వివాహ వేడుకకు హాజరు కాబోతున్నారని తెలుస్తోంది. అందుకే రేపు ( ఏప్రిల్ 30 ) విజయవాడ వెళ్లనున్నారు. ఇక విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు. ఆ తర్వాత ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు ఆయన వివాహ వేడుకలో ఉంటారు. చివరగా విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్.

### ఎన్డీఎస్ఏ రిపోర్టునే కించపరుస్తారా? బీఆర్ఎస్ పై మంత్రి ఉత్తమ్ సీరియస్



చట్టబద్ధమైన ఎన్డీఎస్ ను కించపరిచేలా బీఆర్ఎస్ నేతలు వికృతమైన, వికారమైన విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ సచివాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన తుది నివేదికపా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం లోపం, ఆపరేషన్ అండర్ మెయింటెనెన్స్ లోపాలతో మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని ఎన్డీఎస్ఏ రిపోర్టు స్పష్టం చేసిందని చెప్పారు.భారత దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత ఘోరమైన మానవ నిర్మిత విపత్తును సృష్టించి అపఖ్యాతిని మూటగట్టుకున్న నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థతను ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టంగా వివరించిందని చెప్పారు.

అధికారంలో ఉన్నవారి నిరంతర జోక్యం:

మేడిగడ్డ తో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. డీపీఆర్ తయారీకి తగిన సమయం ఇవ్వకుడా హడావుడి చేశారని దాంతో పనితనంపై గత ప్రభుత్వం రాజీపడిందని నివేదిక స్పష్టం చేసింది. డీపీఆర్లో అనున్న దానికి భిన్నంగా బ్యారేజీల నిర్మాణ సమయంలో అసాధారణమైన, గణనీయమైన మార్పులు జరిగాయని నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాన్ని వరుసగా 2.2 కి.మీ. 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారు. ఈ రెండు బ్యారేజీల కొత్త ప్రదేశాలు నది పరీవాహక మట్టానికి దిగువన ఉండటం చాలా అసాధారణం అని దీంతో అన్నారం బ్యారేజీకి ఎగువన భారీగా ఎసుక మేటలు వేశాయని నివేదిక పేర్కొంది. మూడు బ్యారేజీలలో షీట్ పైల్స్ స్థానంలో సీకెంటే పైల్స్ వచ్చాయని సీబీఐపీ మార్గదర్శకాల ప్రకారం జియోటెక్నికల్ పరిశోధనల కోసం 85 బోర్ హెూల్స్ అవసరం కాగా కేవలం 6 బోర్ హెూల్స్ మాత్రమే తవ్వారు. ప్లానింగ్, ఇన్వెస్టిగేషన్, గ్రౌండ్ అంప్రూవ్మెంట్, నిర్మాణంలో సీడీవో యూనిట్ పాత్ర లేకపోవడం అసాధారణం అని సీడీవోపై అధికారంలో ఉన్నవాళ్లు నిరంతర జోక్యం చేసుకున్నట్లు నివేదిక పేర్కొందని ఉత్తమ్ చెప్పారు.

**మేడిగడ్డ ప్రారంభానికి ముందే లోపాలు:**

ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని కమీషన్ల కోసం కాళేస్వరం ప్రాజెక్టు అంచనాలు భారీగా పెంచారని మంత్రి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ. 80 వేల కట్ల అనుమతులు తీసుకుని ఇప్పటికే లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. విధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు.బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ మొదటి నివేదిక ఇచ్చిందని ఇప్పుడు వచ్చిన తుది నివేదికలోనూ ఇదే విషయం వెల్లడించిందన్నారు. మేడిగడ్డ ప్రారంభానికి ముందే ప్రాజెక్టులో లోపాలు బయటపడ్డాయి కానీ బీఆర్ఎస్ ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర నష్టం జరిగింది. తమ్మిడిహెట్టిని కాదని మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించడమే ప్రధాన లోపం అని ఎన్డీఎస్ఏ చెప్పిందని మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చిందని ఉత్తమ్ అన్నారు. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు వంటివి ఏమీ చేయలేదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెబితే కూడా పట్టించుకోలేకపోవడంతో నష్టం తీవ్ర పెరింగింది. మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోవడంపై ఎన్డీఎస్ఏ 14 నెలలు పరిశీలించి, పరిశోధించి రిపోర్టు ఇచ్చింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని నివేదిక చెప్తోంది. నిర్మాణం మొదలు పెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ఆ తర్వాత కూడా డీపీఆర్ కు విరుద్ధంగా నాటి ప్రభుత్వ పెద్దమనిషి ఎలా చెప్తే అలా నిర్మించుకుంటూ పోయారు. తమ్మిడి హట్టి మార్పుతో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు నష్టం జరిగింది. గత ప్రభుత్వం కక్కుర్తి వల్లే చాలా నష్టం జరిగింది.

## పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

మొదటి పేజి తరువాయి

పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు.జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

## ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ

మొదటి పేజి తరువాయి

తమ లేఖలో ప్రధానిని కోరారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం యావత్తూ ఐక్యంగా నిలుస్తుందనే బలమైన సందేశాన్ని ప్రపంచానికి అందించాల్సిన అవసరం ఉందని రాహుల్, ఖర్గే తమ లేఖలో నొక్కి చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి సభ నివాళులర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై పార్లమెంట్ వేదికగా సమగ్రంగా చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు. మరోవైపు, పహల్గామ్ దాడి జరిగిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. అనంతరం జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడంతో పాటు, తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అయితే, ఆ కీలక సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే అప్పట్లోనే తప్పుబట్టారు. ప్రధాని స్వయంగా హాజరై పరిస్థితిని వివరిస్తే బాగుండేదని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మరోసారి పార్లమెంట్ సమావేశాల ఆవశ్యకతను గుర్తుచేస్తూ రాహుల్ గాంధీతో కలిసి ప్రధానికి లేఖ రాశారు. వీరితో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఇదే తరహా డిమాండ్లు చేశారు. టీఎంసీ నేత సుదీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ ఈ దాడి ఘటన భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోందని, దీనిపై ప్రధాని వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ సైతం ప్రధానికి లేఖ రాస్తూ, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా ఉందని చాటేందుకు పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

## కేసీఆర్ దుఃఖం దేనికి? అధికారం పోయిందనా లేక నీ అవినీతి బయటపడుతోందనా?: పొంగులేటి

మొదటి పేజి తరువాయి

పదవి పోయిందని దుఃఖం వస్తోందా? లేక మీ అవినీతి బయటపడుతోందని దుఃఖం వస్తోందా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూడలేకే కేసీఆర్ కు దఃఖం వస్తోందని విమర్శలు గుప్పించారు. ఇవాళ కామారెడ్డి జిల్లా షట్ పల్లి, వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారులు మాట వినలేదని గతంలో కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థనే రద్దు చేశారని పది రోజుల్లో గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమిస్తామని చెప్పారు. జూన్ 2 నుంచి ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

మీవి పగటి కలలే:

రూ. 8.19 లక్షల కోట్ల అప్పులు చేసి ధనిక తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసి బీఆర్ఎస్ మా చేతిలో పెట్టిందని మంత్రి ధ్వజమెత్తారు. పదేళ్లలో రెండు పడక గదుల ఇళ్లు ఎంత మందికి ఇచ్చారో మాజీ సీఎం చెప్పాలన్నారు. పదేళ్లలో పూర్తి చేయకుండా మొండిగోడలు ఉంచిపోతే పూర్తి చేసి మేము ప్రజలకు ఇస్తున్నామన్నారు. పేదల కన్నీరు తీర్చేది ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అన్ని వర్గాలను ఆదుకునే విషయంలో ఈ ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదన్నారు. అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్న వారి కలలు కలలుగానే మిగులుతాయన్నారు.

# ఉగ్రవాదం నశించాలని క్రొవ్వొత్తులతో నిరసన





ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) :-అమరమృత వీరులకు నివాళు లర్పించిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు అనకాపల్లి జిల్లా వి.మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలంలో,చీడికాడ మండలంలోని,జైతవరం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యోగుల సంఘం ,మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు, సోమవారం రాత్రి 7 గంటలకు, జైతవరం ఎస్సీ కాలనీ నుండి జైతవరం మెయిన్ రోడ్డు వరకు సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారాన్ని చేపట్టారు. ఉగ్రవాదు నశించాలి తీవ్రవాద నశించాలి భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అని మాదిగ రిజర్వేషన్ పోరాటం సభ్యులందరూ నినాదాలు చేశారు అనంతరం కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. అలాగే వారికోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముహూర్త శ్రీనివాసరావు, మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని తీవ్రవాదాన్ని అరికట్టాలన్నారు. చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారడభూడి నాగరాజు , మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు, కంటిపాము మంగయ్య,ఈశ్వరరావు,చిన్న సంతోష్, కొరచా లక్ష్మణ,అచ్చన్న,దేవుడన్నా, వరలక్ష్మి, రాజేశ్వరి, దివ్య,సాత్విక తదితర గ్రామాల సభ్యులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## పశ్చిమ గోదావరి జిల్లా
## పాలకొల్లు విద్యతో పాటు సమాజ అధ్యయనం అవసరం..




ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి) కళాశాల రసాయన శాస్త్రం,కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో 29/04/2025 నరెండవ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులను ఇన్మఫర్మేషన్ టెక్నాలజీలో భాగంగా ఇండస్ట్రియల్ టూర్ కురాజమండ్రిలో గల ప్రచురణార్ధం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు విద్యతో పాటు సమాజ అధ్యయనం అవసరం.స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి) కళాశాల రసాయన శాస్త్రం,కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో 29/04/2025 న రెండవ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులను ఇన్మఫర్మేషన్ టెక్నాలజీలో భాగంగా ఇండస్ట్రియల్ టూర్ కురాజమండ్రిలో గల సి.టి.ర్. ఐ అమరావతి సోల్యూషన్ కుపంపిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి తెలియజేసారు.విద్యార్థులు విద్యతో పాటు వివిధ సంస్థలను,పరిశ్రమలను అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు.విద్య మానసిక వికాసాన్ని పెంపొందిస్తే సంస్థల,పరిశ్రమల అధ్యయనం విద్యార్థుల జీవనోపాధిని మెరుగు పర్చటానికి కావల్సిన ప్రేరణ కలగజేస్తుందని తెల్పారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కావలసిన ఆర్థిక వనరులను అందించటం వలన ఇటువంటి కార్యక్రమాలు చేయటం సాధ్యమౌతుందని విద్యార్థులు అన్ని సౌకర్యాలుగల ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివించటం వలన ఇటు మానసిక ఎదుగుదలతో పాటు అటు సృజనశీలత పెంపొందించుకొని తమ కాళ్ళమీద తాము ఎలా జీవించాలో తెలుసుకోగలుగుతారని వివరించారు.ఈ ఇండస్ట్రాయల్ టూర్ కి రసాయన శాస్త్ర విభాగాధిపతి డా వి యామిని,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కె భద్రాచలం,అధ్యాపకులు శివకృష్ణ,రవికుమార్ సారధ్యం వహించారు. అమరావతి సోల్యూషన్ కుపంపిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి తెలియజేసారు.విద్యార్థులు విద్యతో పాటు వివిధ సంస్థలను,పరిశ్రమలను అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు.విద్య మానసిక వికాసాన్ని పెంపొందిస్తే సంస్థల,పరిశ్రమల అధ్యయనం విద్యార్థుల జీవనోపాధిని మెరుగు పర్చటానికి కావల్సిన ప్రేరణ కలగజేస్తుందని తెల్పారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కావలసిన ఆర్థిక వనరులను అందించటం వలన ఇటువంటి కార్యక్రమాలు చేయటం సాధ్యమౌతుందని విద్యార్థులు అన్ని సౌకర్యాలుగల ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివించటం వలన ఇటు మానసిక ఎదుగుదలతో పాటు అటు సృజనశీలత పెంపొందించుకొని తమ కాళ్ళమీద తాము ఎలా జీవించాలో తెలుసుకోగలుగుతారని వివరించారు.ఈ ఇండస్ట్రాయల్ టూర్ కి రసాయన శాస్త్ర విభాగాధిపతి డా వి యామిని,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కె భద్రాచలం,అధ్యాపకులు శివకృష్ణ,రవికుమార్ సారధ్యం వహించారు.

## వివేకానంద పబ్లిక్ స్కూల్ లో అభినందన సభ




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): 2024-25 పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్నంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న వివేకానంద పబ్లిక్ స్కూల్ పాఠశాలలో 10వ తరగతిలో పిడుగురాళ్ల మండల స్థాయిలో ద్వితీయ స్థానం (589/600) సాధించిన వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థి వై అభిరామ్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డైరెక్టర్ రామకృష్ణా మాష్టార్ ఆద్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.

## శ్రీ అనుగురాజు యాదవ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం ముందు 11వ శతాబ్దంలో అఖండ పల్నాడుని స్థాపించి పరిపాలించిన శ్రీ అనుగురాజు యాదవ్ గారి విగ్రహాన్ని 30-04-2025 తేదీ అనగా బుధవారం ఉదయం 10:00 గంటలకు భూమి పూజ చేయడానికి శ్రీ అనుగురాజు యాదవ్ విగ్రహ కమిటీ సభ్యులు నిర్ణయించినారు కావున మన పల్నాడు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యులు ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఇంట్లో పండుగ లాగా వచ్చి ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చి అందరూ రావలసిందిగా గురజాల నియోజకవర్గం శ్రీ అనుగు రాజు యాదవ్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు కోరారు.

## మండల వాసులకు
## మెరుగైన సేవలు అందిస్తా : తహసీల్దార్ మేరీ కనకం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండల వాసులకు మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తానని నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మేరీ కనకం అన్నారు. మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య బృందం స్థానిక రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ మేరీ కనకం ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించారు. తనపై చూపిన ప్రేమాభిమానాలకు తహసీల్దార్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవిన్యూ పరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవచ్చని సూచించారు. బృందంలో గుండా రామ్మూర్తి, ఆకుల నరసింహారావు,నాళం పెద్దబాబు, ఏచూరి ముసలయ్య, కొత్త వెంకటేశ్వర్లు, కొత్త గోపాలరావు, పొట్టిమూర్తి రాంబాబు తదితరులున్నారు.

## రాజమౌళి ని పరామర్శించిన విప్ యార్లగడ్డ



గన్నవరం నియోజవర్గం ఇంచార్జ్ సురేష్(శుభోదయం న్యూస్) సోదరి భర్త మరణంతో విషాదంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి, అడుసుమిల్లి రాజమౌళిని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. రాజమౌళి బావ ఆలపాటి వెంకటేశ్వర్లు అనారోగ్యం తో ఈనెల 18న తుదిశ్వాస విడిచారు. వెంకటేశ్వర్లు పెద్దకర్మ, వైకుంఠ సమారాధన కార్యక్రమం ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలో సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావలసిన యార్లగడ్డ సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్లో మంత్రులతో సమీక్షలో పాల్గొనడంతో సమయ భావం వల్ల రాలేకపోయారు. సోమవారం రాత్రి రాజమౌళి నివాసానికి వచ్చిన ఆయన వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజమౌళిని, కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, గ్రామ టిడిపి అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, కార్యదర్శి దారం విజయ్, టిడిపి నాయకులు వడ్లమూడి సుబ్బారావు, షేక్ బాజీ షరీఫ్, మల్లికార్జున్, మున్నా రామకృష్ణ, సింహాచలం, బొప్పన భాస్కరరావు, దినేష్, ఆలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటిపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో
### సమీక్ష సమావేశం నిర్వహించిన-మంత్రి స్వామి

# అవసరమైతే ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటిని సరఫరా చేయండి



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో త్రాగునీటి సమస్యపై సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. మండల పరిధిలోని టి నాయుడుపాలెం లోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజల సౌకర్యార్థం అవసరమైతే నీటి వసతి లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

## బాపట్ల చీల్ రోడ్ సెంటర్లో కాసాని లక్ష్మణరావుకి
## ఘన నివాళులర్పించిన బీసీ నాయకులు నందిరాజు తోట యువత



(శుభోదయం న్యూస్): జోహార్ కాసాని లక్ష్మణరావు కి జోహార్ బీసీ నాయకులు:బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామానికి చెందిన కాసాని లక్ష్మణ రావు ఆర్మీ లొ పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా ఛైర్మన్ ఉప్పాల మురళి గౌడ్, జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా కన్వీనర్ మాచవరపు శ్రీనివాసులు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా వైస్ ఛైర్మన్ చిరంజీవుల నరసింహారావు, జై గౌడ ఉద్యమ నాయకులు వీరమల్లు కార్తీక్, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా కో కన్వీనర్ దేవరపల్లి చెంచుబాబు, కాసాని లక్ష్మణరావు కి ఘన నివాళులర్పించారు,

# చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలి




గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్)నాగార్జున సాగర్ ఎడమ కాలువల ఆధునీకరణకు 16వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరు చేయాలినాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానంఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశం ఈరోజు ఉదయం నూజివీడులోని ఎడమ కాలువ డివిజన్ కార్యాలయంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఇదే విషయమై ఈరోజు సాయంత్రం రంగన్న గూడెం లోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ క్యాంప్ కార్యాలయం నుండి ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఎడమ కాలువ 3 వ జోన్ లోని 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎడమ కాలువకు 32 టీఎంసీలు అధికార వాట ఉన్నప్పటికీ ఈ సీజన్లో 20 టీఎంసీలు మాత్రమే సాగునీరు తెలంగాణ నుంచి మనకు అందాయని 3వ జోన్ పరిధిలోని బాపులపాడు మేజర్, వేంపాడు మేజర్, మాచవరం మేజర్, జక్కంపూడి మేజర్, జమలాపురం మేజర్, మూలపాడు మేజర్, ఇబ్రహీంపట్నం మేజర్ లకు కనీసం సాగునీరు అందలేదని వీటి నీటి నిర్వహణ సామర్థ్యం పెంచడానికి ఆధునీకరించడానికి 16 వ ఆర్థిక సంఘం నుంచి ఎడమ కాలువల ఆధునికరణకు ప్రతిపాదించిన 199 కోట్ల నిధులను మంజూరు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.కాంపిటెంట్ అధారిటీ, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్. మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ కమిటీ గత తీర్మానం ప్రకారం కృష్ణానది యాజమాన్యం బోర్డు ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎడమ కాలువ పరిధిలో 2వ, 3వ జోన్ లో కాలువల నిర్వాహణకు ఎస్టిమేట్లు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని చెప్పారు.ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఎడమ కాలువ త్రాగునీటి కోసం ప్రతిపాదించిన 3.75 టీఎంసీల నీటిని విడుదల చేయించాలని 2 వ జోన్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ స్థిరీకరణకు ఉపయోగపడే వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకాన్ని త్వరగా ప్రారంభించాలని జగ్గయ్యపేట నందిగామ నియోజకవర్గంలో జోన్ 2 పరిధిలో ఎత్తిపోతల పథకాల ద్వారా చివరి ఆయకట్టు స్థిరీకరణకు పాములురు, వైకుంటపురం బ్యారేజ్ ను త్వరగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పలువురు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో అనధికార ఆక్రమణలను తొలగించాలని ప్రతి బ్రాంచ్ కాలువ, మేజర్లలో ఎగువ భాగంలో అండర్ టన్నెల్ రంధ్రాల ద్వారా సాగునీటి ప్రధాని అరికట్టి చివర ప్రాంతాన్ని రక్షించాలని 117 వ కి.మీ. రామచంద్రపురం రెగ్యులేటర్ దగ్గర గేట్లను, 5.961 ముద్దుల పర్వ రెగ్యులేటర్ దగ్గర నూజివీడు మరియు మైలవరం బ్రాంచ్ కాలువ గేట్లను పూర్తిస్థాయిలో మరమత్తులు చేయించాలని డిస్ట్రిబ్యూటరీ కమిటీ కార్యాలయాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలనీలలో భవనాలు కేటాయించాలని అండర్ టన్నెల్ మరమ్మతులు చేయించాలని ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రాజెక్ట్ కమిటీ తీర్మానంలో చేసిన తీర్మానాల అమలు నివేదికను ఈ సమావేశంలో చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో కృష్ణా, ఏలూరు,ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు దేవినేని సత్యన్నారాయణ, రాపర్ల బాలకృష్ణ, పామర్తి శ్రీనివాసరావు తదితర డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు,నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.సంతోష్, జగ్గయ్యపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.కిషోర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

కే. సీతారావమ్మ, వి.ఎస్.ఆర్ ప్రభు, కే. రామదాసు, శశి కుమారి, రాంబాబు విజయలక్ష్మి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె. ప్రసన్న కుమార్, వై. నవీన్, వి.జయరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వీస్ లో ఉన్న సైనికుడు

### కాసాని లక్ష్మణరావు అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరం



ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,(శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా:రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు సిక్కిం రాష్ట్రంలో సర్వీస్ చేస్తూ అనారోగ్య కారణాలతో పరమపదించిన బాపట్ల జిల్లా నందిరాజు తోట గ్రామానికి చెందిన సైనికుడు కాసాని లక్ష్మణరావు పార్ధీవదేహానికి ఘనంగా నివాళులు జోహార్లు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, దేశానికి సేవలు అందిస్తూ చిన్న వయసులోనే అనారోగ్య కారణాలతో పరమపదించటం బాధాకరం అని తన బాధను వ్యక్త పరిచారు. స్వర్గీయ సైనికుడు కాసాని లక్ష్మణరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. కాసాని లక్ష్మణరావు కు జోహార్లు భారతమాతకు జేజేలు పలికారు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు %జప్త్రజ% కృష్ణా రావు, ఏమినేని చిన తిరుపతి రావు, యం కొండల రావు, కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, వెంకట కృష్ణా రెడ్డి, ఉమ్మారెడ్డి కృష్ణ, బొలగాని శ్రీనివాసరావు, అద్దంకి రమేష్, వుడా నాగరాజు, సూరగాని రమేష్, కోకి ధర్మా రెడ్డి, వూరిబండి సాంబశివరావు, ఎస్బిఐ ఖలీల్, సి కే రావు, మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో

## ఏపీ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ సమావేశం....



విశాఖపట్నం, శుభోదయం న్యూస్: ఈ రోజు విశాఖపట్నంలో శంకర మఠం దగ్గరలో ఉన్న పద్మశాలి భవన్ లో ఆంధ్రప్రదేశ్ కి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ సమావేశం పెన్షనర్స్ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేనికి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆంధ్రయూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బీసీ కులగణన చేయాలని, బీసీలకు విద్య, ఉద్యోగ అవకాశాలలో 50% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ దేవలూటి శంకర్ మాట్లాడుతూ మండల కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, క్రిమిలేయర్ విధానాన్ని బీసీలకు రద్దు చేయాలని అయన కోరారు. జక్కన శ్రీనివాస్ పోర్ట్ విశాఖపట్నం, ఆదినారాయణ, గజపతిరావు, వై. శ్రీనివాసులు, రూప్ వైస్ ప్రసిడెంట్ విజయనగరం, డాక్టర్ బి.గోవిందనాయుడు మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సిహెచ్ ఈశ్వరరావు, ఏపీ హెచ్ ఎం ఎ కామన వెంకటసుబ్బారావు, డిప్యూటీ సెక్రటరీ,లెక్చరర్ సుబ్బారావు, బాలాజీ విశాఖపట్నం పోర్ట్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా హాజరైనారు.తదితర ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ బృంద సభ్యులు పాల్గొని ఈ సమావేశంను విజయవంతం చేశారు.కట్టా మల్లేశ్వరావు బీసీ చైతన్య వేదిక చైర్మన్ హాజరై బీసీ ఉద్యోగుల గురించి ప్రశాంగించారు.రిటైర్డ్ టి.పెద్ద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీ బిల్లు పెట్టాలని కోరారు.పి.శ్రీనివాసరావు తెలుగు ఉపాధ్యాయులు, నరసింగారావు, అప్పారావు, వై.రామనరసింహం తెలుగు ఉపాధ్యాయులు, ఎం.గజపతిరావు ఐ పిర్, అప్పలనాయుడు, బొత్స శ్రీనివాస రావు, తదితర బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ బృందం పాల్గొని ఈ సమావేశంను ఘనంగా నిర్వహించారు.వైస్ చైర్మన్ : నల్లభోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సమస్యలు ఎప్పటికి కప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిస్కారి%శీ%చేలా కార్యాచరణ చేస్తున్నాము అని తెలిపారు.

# నేదురుమల్లి ని కలిసిన నాయకులు



వెంకటగిరి నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని వెంకటగిరి నియోజవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో టిడిపి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై చేస్తున్న దాడులు కక్ష సాధించి చర్యలను గురించి పలు గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు నేదురుమల్లికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని, వైఎస్ఆర్సిపి శ్రేణులు పై కక్ష సాధింపు చర్యలకు దిగితే సహించబోమని స్పష్టం చేశారు.

## లింగనేని దొడ్డి లో ఉపాధి పనులు తనిఖీ చేసిన...

## తుగ్గలి ఏపీఓ వెంకటేశ్వర్లు...

## బొందిమడుగుల పంచాయతీ ఉప సర్పంచ్ కౌలుట్లమ్మ...



తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని బొందిమడుగుల పంచాయతీ లింగనేని దొడ్డి గ్రామంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మండల ఏపీఓ వెంకటేశ్వర్లు, బొందిమడుగుల ఉపసర్పంచ్ కౌలుట్లమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల గురించి ఏపీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని తెలియజేశారు. ప్రభుత్వం నిధులను విడుదల చేసినప్పటికీ త్వరలోనే ఉపాధి కూలీల పనులు చేసిన ప్రతి ఉపాధి కూలీలకు వేతనాలు అకౌంట్లలో పడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఏ, శాంత రాజు, ఫీల్డ్ అసిస్టెంట్, రామారావు, మరియు మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## .సాక్షి విలేఖరులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : సాక్షి విలేఖరులు నెల్లూరు శ్రీనివాసులు,హరీష్ లు నిన్న తమ వృత్తిలో భాగంగా తెలుగుదేశం, జనసేన బ్యానర్ల కొట్లాటలను చిత్రీకరిస్తుండగా, మమ్మల్ని చిత్రీకరిస్తావా అంటూ వారిపై అమానుషంగా కూటమి నాయకులు దాడి చేసిన విషయం మనందరికీ తెలిసిందే.సాక్షి విలేఖరులు దేవుని దయతో తృతిలో ప్రాణాపాయం నుండి తప్పించుకొని స్థానిక ఎంజీఎం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.వారిని మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు.శ్రీనివాసులు పరామర్శించి మేమందరం మీకు తోడుగా ఉంటామని దేనికి భయపడవద్దని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ నిన్నటి దినం తెలుగుదేశం,జనసేన పార్టీలు ఇరు వర్గాలు శ్రీకాళహస్తి పట్టణం నడిబొడ్డున బ్యానర్ల విషయంలో



కొట్లాడుతూ ఉంటే తన వృత్తిలో భాగంగా వాటిని చిత్రీకరించడానికి అక్కడికి వెళ్లిన సాక్షి విలేకరులను అమానుషంగా కొట్టడం చాలా దారుణం దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాననీ అన్నారు. ఈ దాడికి కారకులైన ఏ ఒక్కరిని విడిచి పెట్టేది లేదు త్వరలోనే వారు భారీ మూల్యం చెల్లించుకుంటారనీ అలాగే న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వెళ్లి మాకు ప్రాణహాని ఉందని కంప్లైంట్ ఇస్తే అలాంటివి ఏమి జరగవు అని చెప్పి ఇంటికి పంపే దారిలో మళ్లీ కూటమి నాయకులు కర్రలు, రాళ్లు, కత్తులతో దాడి చేయడం అలాగే తమ వృత్తిలో భాగంగా కవరేజ్ కి వెళ్లి దెబ్బలు తిన్న సాక్షి విలేకరుల పైననే పోలీస్ శాఖ వారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం చాలా ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. అసలు శ్రీకాళహస్తిలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని అదృష్టం బాగుండి ఓ షాప్ షట్టర్ లోకి వెళ్లి దాంకోడంతో ప్రాణం దక్కించుకున్నాడని ఒకవేళ కూటమి నాయకుల దాడిలో తాను మరణించి ఉంటే ఆ పసి పిల్లలకు దిక్కెవరనీ అన్నారు.శ్రీకాళహస్తిలో గత 40 సంవత్సరాలుగా లేని నూతన సాంప్రదాయానికి నాంది పలికిన కూటమి ప్రభుత్వం త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకుంటుందని భవిష్యత్తులో ఇది ఎంతవరకు వెళుతుందో కూడా నేను చెప్పలేనని గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నాపై కూడా మీడియా సంస్థలు ఆరోపణలు చేశారు.మీ పాపాలన్నీ శ్రీకాళహస్తీశ్వర స్వామి, ప్రజలు గమనిస్తున్నారనీ చివరకు సాక్షి విలేకరులు పెట్టిన కేసును కూడా పోలీస్ శాఖ తీసుకోకుండా వీరిపై దాడి చేసిన వారు పెట్టిన కేసులు తీసుకొని సాక్షి విలేకరుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం చాలా దారణమని అన్నారు. ప్రశాంతంగా ఉండే శ్రీకాళహస్తిలో మళ్లీ అరాచకాలు, రౌడీయిజం, దాడులు మొదలుపెట్టారు వీటిని కంట్రోల్ చేయవలసిందిగా పోలీస్ శాఖ వారిని కలెక్టర్ ని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పగడాల రాజు,యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ను

## మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి ఉపాధ్యక్షులు నారాయణ..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని జి. ఎర్రగుడి గ్రామానికి చెందిన వైసిపి మండల ఉపాధ్యక్షులు నారాయణ మంగళవారం మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఇటీవల నారాయణ కు వైసిపి మండల ఉపాధ్యక్షులు పదవి రావడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తనపై ఎంతో నమ్మకముతో మండల పార్టీ ఉపాధ్యక్షులు పదవి ఇవ్వడం జరిగిందన్నారు. తద్వారా పార్టీ అభివృద్ధికి స్థానిక వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, జిట్టా నగేష్ యాదవ్ ల సలహాలు, సూచనల తో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ ,మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ జిట్టా లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో

## సర్వాంగ సుందరంగా బీ.పీ అగ్రహారం రోడ్డు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలోని 34 వ వార్డు బీ.పీ అగ్రహారం టర్నింగ్నుంచి బైపాస్ వరకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తారు రోడ్డు వేయడం జరిగినది.తెలుగుదేశం కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు.అక్కడి స్థానికులు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఈ రోడ్డు సరిగా లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నామని తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే రోడ్లు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని బొజ్జల కుటుంబానికి రుణపడి ఉంటామని అన్నారు.మాకు ఎలక్షన్ ముందు హామీ ఇచ్చారు ఇప్పుడు నెరవేర్చారని అన్నారు.ఎప్పటికీ వారి యొక్క కుటుంబానికీ.... వారికి ఎప్పుడూ కూడా ఋణ పడి ఉంటామని 34 వ వార్ధు ప్రజలు తెలియ జేశారు.



## ఆర్మీలో అనారోగ్యంతో కాసాని లక్ష్మణరావు

## మృతి బాధాకరం : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(శుభోదయం న్యూస్): బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామానికి చెందిన కాసాని లక్ష్మణ రావు ఆర్మీ లొ పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించగా వారి పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ. కాసాని లక్మణ రావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం ఎమ్మెల్యే తెలిపారు.

## ఆర్మీలో అనారోగ్యంతో కాసాని

## లక్ష్మణరావు మృతి బాధాకరం ఎంపీటీసీ దంపతులు వీరమల్లు కార్తీక్



(శుభోదయం న్యూస్): బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామానికి చెందిన కాసాని లక్ష్మణ రావు ఆర్మీ లొ పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన. ఎంపీటీసీ దంపతులు వీరమల్లు కార్తీక్ భారీగా బాపట్ల జిల్లా ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయి ఆర్మీ లక్ష్మణ్ కి ఘన నివాళులర్పించారు,

## బాల్య వివాహాల నివారణపై

## మత పెద్దలకు అవగాహన ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): యాక్సిస్టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లోని భాగంగా అక్షయ త్రితీయ ను పురస్కరించుకొని బాల్యవివాహాలు జరగబోతాయని ముందస్తు ఆలోచనతో భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో మరియు జిల్లాలలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో వివిధ దేవాలయాలు, చర్చిలు, మసీదులలోని మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు ఏర్పరిచి, బాల్య వివాహాల వలన కలిగేటువంటి నష్టాలను మరియు వాటికి సంబంధించిన చట్టాల గురించి వివరించారు. బాల్య వివాహాలు నిర్మూలించడంలో మత పెద్దలు అయినటువంటి పురోహితులు, పాస్టర్లు మరియు హజరత్ లాంటివారు సహకరించాలని మరియు మన సమాజాన్ని బాల్య వివాహాలు లేని సమాజంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరం భాగస్వామి అవ్వాలని వారందరితో కలిసి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కెవి రమణ మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కొరకు బాల్య వివాహాలను నివారించుటకు ప్రగతి స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు.అక్షయ తృతీయ అనేది భారత దేశంలో కొన్నిచోట్ల పెళ్లిళ్ల సీజన్ గా పరిణిస్తారు.ఈ కార్యక్రమంలోప్రగతి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మధు కుమార్,లతా, మల్లికార్జున పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన అమాస రాజశేఖర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మంగళవారం కాపుగున్నేరి సింగిల్‌విండో మాజీ చైర్మన్ తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను ఘనంగా సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలను అంధజేశారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తి మండల పరిధిలోని రైతులకు డీసీసీబ్యాంకు ద్వారా సకాలంలో రుణాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని కోరారు.

## కాసాని లక్ష్మణ్ ఆర్మీ టైగర్ మృతి బాధాకరం

## బీసీ సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్





శుభోదయం న్యూస్: బాపట్ల మండలం నందిరాజ్ తోట గ్రామంలో ఆర్మీలో పనిచేస్తున్నటువంటి కాసాని లక్ష్మణ్ గౌడ్, అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అని బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో ఆర్మీలో చేరి తన జీవితాన్ని డ్యూటీలోనే అనారోగ్యంతో మృతి చెందడం ఈ దేశ ప్రజలకి తీరనిలోటు అని చెప్పుకోవాలి ఆర్మీ అన్నలు దేశం కోసం బోర్డర్లో వాళ్ల ప్రాణాల సైతం లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ప్రాణాలు పణంగా పెట్టి దేశాన్ని కాపాడే ఆర్మీ అన్నలకు నమస్కారాలు చేసుకోవాలి అలానే కాసాని లక్ష్మణ్ గౌడ్, మృతి పట్ల భారీగా ప్రజలు నివాళులర్పించారు జోహార్ కాసాని లక్ష్మణ్ గౌడ్ కి జోహార్,

## బాపూజీ నగర గ్రామంలోని ప్రజలకు స్మశానానికి స్థలం కేటాయించాలి: సిపిఎం



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలోని మజాల గ్రామమైన బాపూజీ నగర్ గ్రామనికీ స్మశానముకు స్థలం కేటాయించి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల రూరల్ తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దారు శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి.బాల వెంకట్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న బాపూజీ నగర్ గ్రామానికి గత 40 సంవత్సరాల నుండి స్మశానం లేక రోడ్డు పక్కన ఉన్న కాల్వ గట్టు పైన చనిపోయిన వాళ్లను పూడ్చుకుంటున్నారని పేర్కొన్నారు.ఇక్కడ దాదాపు 500 కుటుంబాలకు పైగా జీవనం కొనసాగిస్తున్నారని గ్రామంలో అరకరా వసతులతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కాలం గడుపుతున్నారని గ్రామంలో చాలా సమస్యలు తో అక్కడ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు.గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని గత సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోయిన కలెక్టర్ స్పందించి డిఆర్ఓకి,ఆర్డిఓ ని,ఎమ్మార్వోని గ్రామానికి విజిట్ చేయమని చెప్తామని చెప్పారు. కానీ ఇంతవరకు ఏ ఒక్క అధికారి గ్రామం వైపు చూడలేదని ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు గ్రామాన్ని సందర్శించాలని గ్రామంలో 30 సంవత్సరాల కిందట వేసిన సిసి రోడ్లు మొత్తం చెడిపోయాయని అలాగే కరెంటు స్తంభాలు వంగి పోయాయని కాబట్టి అధికారులు వెంటనే స్పందించి బాబూజీ నగర్ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను ఒప్పుకొని ఆందోళన ఉదృతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రూట్ సెట్ ఆధ్వర్యంలో ఏసి ఫ్రిజ్ రిపేరులో ఉచిత శిక్షణ కార్యక్రమం! ఈ ఏడాది మే 21 నుండి 30 రోజులపాటు శిక్షణ



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- జిల్లా రూట్ సెట్ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఏసి ఫ్రీజ్ రిపేర్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకాశం జిల్లా రోడ్ సెట్ సంస్థ డైరెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మే 21 నుండి 30 రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 8309915577 నంబర్లో సంప్రదించాలన్నారు.

## టిడిపి యువనాయకులు డాక్టర్ లలిత్ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మూలం రెడ్డి ప్రసాద్ రెడ్డి



తాళ్లూరు, శుభోదయం న్యూస్: తాళ్లూరు మండలం బొద్దికూరపాడు గ్రామానికి చెందిన మూలం రెడ్డి ప్రసాద్ రెడ్డి ఇటీవల వైసీపీని వీడి సెంట్రల్ కోల్ అండ్ మైన్స్ మినిస్టర్ కిషన్ రెడ్డి, ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ల సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. కాగా బిజెపిలో చేరిన తరువాత నేడు మొదటిసారిగా దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ను నరసరావుపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గౌతమ బుద్ధుని ప్రతిమ అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో కూటమిని బోలోపేతం చేసే విధంగా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ప్రసాద్ రెడ్డి బిజెపిలోకి చేరడంతో త్వరలో తాళ్లూరు మండలంలోని ప్రసాద్ రెడ్డి అభిమానులు భారీగా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## మేడే జెండాను ప్రతి గ్రామంలో ఎగురవేయాలి

...మే డే రోజున కార్మికులు కర్షకులు శ్రమజీవులు మేడే పండుగను ఘనంగా జరుపుకొని అందరూ అందులో పాల్గొనాలి......

కార్మికుల హక్కులను కాలరస్తున్న ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలి..



సంగెం:(శుభోదయం న్యూస్ ): మండలంలోని హమాలి కార్మికులతో, తాపీ మేస్త్రీలతో సమావేశం జరుపుకోవడం జరిగింది మేడే రోజున అన్ని గ్రామాలలో మేడే జెండాను ఎగురవేయాలని కార్మికులు కర్షకులు శ్రమజీవులంతా ఒక చోటికి వచ్చి ఈ పాలిస్తున్న పాలకులకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల హక్కులను కాలరాస్తున్న విధానానికి వ్యతిరేకంగా మేడే సందర్భంగా ఉద్యమాలు చేయాలి కార్మికుల హక్కులను కాల రాస్తున్న ఈ ప్రభుత్వాలకు కార్మికులు కర్షకులు శ్రమజీవులు అంత ఏకమై 44 కోట్లకు ఉండాల్సిన కార్మికుల హక్కులను నాలుగు కోళ్లుగా చేసి ఈరోజు కార్మికులంతా వాళ్ళ హక్కులకై పోరాడడానికి ఎలాంటి హక్కు లేకుండా ఈ ప్రభుత్వాలు పాలకులు కార్మికులపై కక్షగట్టి నాలుగు కోట్లుగా కార్మికుల హక్కులను విభజించినారు ఇప్పటికైనా కార్మికులు ఏకతాటికి వచ్చి కార్మిక హక్కులకై ఎనిమిది పది గంటలకు పోరాటం చేసి కార్మికులంతా ఏకమై సాధించుకున్నారో ఆ ఎనిమిది గంటలకు కార్మికుల హక్కుల గురించి పోరాడాలి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప కార్మిక హక్కులకు కార్మికులంతా ముందుండి ఈ నాలుగు కోళ్లకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని అదేవిధంగా మేడే పండుగను మేడే జెండాను ప్రతి గ్రామ గ్రామాన కార్మికులంతా ఏకతాటికి వచ్చి మేడే జెండాలు ఎగరవేసి ఈ పాలకులకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ఓ పండుగ వాతావరణంగా మేడే జెండాను ఎగరవేయాలని ఈ సందర్భంగా కోరుచున్నాముఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన వారు ఎంసీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఎం డి ఇస్మాయిల్ కార్మిక సంఘం నాయకులు డి రాజుఈ కార్యక్రమంలో నరేష్,వంశీకృష్ణ, గుండేటి బాబు,ప్రవీణ్,అశోక్, శ్రీనివాస్, ఏలియా, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కూలీల హక్కులను కాలరాస్తున్న ఎన్ యం యం ఎస్ ను రద్దు చేయాలి

కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

600 రూపాయల వేతనాన్ని కూలీలకు అందించాలి

చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



శుభోదయం న్యూస్, హసన్‌పర్తి: ఉపాధి హామీ కూలీలైన హక్కుదారుల హక్కులను హరించి కాలరాసే విధంగా తీసుకువచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను రద్దు చేయాలని,ఆధార్ యాప్ లాంటి కొత్త కొత్త జీవోలను సృష్టించి చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.హసన్‌పర్తి మండలము లోని జయగిరి గ్రామంలో చేరువులో పనిచేస్తున్న ఉపాది హామీ కూలీలైన హక్కుదారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రారంభమై ఇరవై యేండ్లు కావస్తున్న ప్రారంభ దశలో ఇచ్చిన పనిముట్లు తప్ప కొత్తగా నేడు ఇచ్చిన దాఖలాలు లేవని కూలీలకు పనిముట్లు అందించాలన్నారు.కొత్త కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులు అందించాలన్నారు.ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల నుండి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలన్నారు.రోజువారి వేతనం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 307 రూపాయలను నుండి 600 రూపాయలకు పెంచాలన్నారు.పనివద్ద కూలీలకు బట్టతో కూడిన పెద్ద టెంట్,కనీస సౌకర్యాలు కల్పిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అభినందించారు.క్షేత్ర సహాయకులకు వేతనాలు చేల్లించాలిస్థానికంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తున్న ఫిల్డ్ అసిస్టెంట్ లకు నాలుగు నెలలు కావస్తున్న వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే ఫిల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాలువాలతో సత్కరించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల జెమిని



(శుభోదయం న్యూస్ ), పరకాల నియోజకవర్గం: తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి, ప్రియదర్శిని -2025 కార్యక్రమంలో పాల్గొని పలువురిని శాలువాతో సత్కరించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల -జెమిని ఈరోజు హైదరాబాదులో జరిగే తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి , ప్రియదర్శిని -2025 ) కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రివర్యులు సీతక్క ని,ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ని, యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ని,



పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల- జెమిని వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు, ప్రభుత్వం నిర్వహించే అనేక రకాల పథకాలు స్త్రీలకు అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధాల కమిటీలలో మహిళలకు చోటిస్తూ మహిళల అన్ని రంగాలలో ఎదుగుదలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మహిళ నాయకులు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మ కంటి రుద్రమదేవి, బొచ్చు సలీమా, బండి అంజలి, బొచ్చు అనూష, బొచ్చు ప్రవీణ, ఈదునూరి స్వప్న, బొచ్చు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల ఆధ్వర్యంలో కాంగ్రెస్ మహిళా నాయకులు



(శుభోదయం న్యూస్), పరకాల నియోజకవర్గం: యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలి వెళ్లిన యూత్ కాంగ్రెస్ మహిళ నాయకులు ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల ఆధ్వర్యంలో తరలి వెళ్లిన యూత్ కాంగ్రెస్ మహిళ నాయకులు బొమ్మకంటి రుద్రమదేవి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బొచ్చు సలీమా, బండి అంజలి, బొచ్చు అనూష, బొచ్చు ప్రవీణ, ఈదునూరి స్వప్న, బొచ్చు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య, నారాయణ కాలేజీల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, నేషనలిస్టు స్టూడెంట్ కాంగ్రెస్



శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి శ్రీనివాస్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాలు టీవీయువి, ఎన్ఎస్సి ఆధ్వర్యంలో కార్పొరేట్ కళాశాలైన శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలల తప్పుడు ప్రచారాలను విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మవద్దని కోరుతూ పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలోని శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలలు రెండు కుమ్మక్కై ఇటీవల వెలువడిన ఐఐటి మెయిన్స్ ఫలితాల్లో ఒకే ర్యాంకు సాధించిన అభ్యర్థి తమ వాడంటే తమ వాడంటూ తప్పుడు ప్రచారాలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని, ఇంత పెద్ద మొత్తంలో తప్పుడు పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నా శ్రీ చైతన్య నారాయణ కార్పొరేట్ కళాశాలలపై తెలంగాణ విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అంతే కాకుండా ముందస్తు అడ్మిషన్ల పేరుతో పిఆర్వోల ద్వారా అడ్మిషన్లు చేస్తూ విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయని, ఫీజులను తమ ఇష్టానుసారంగా ప్రతి ఏడు పెద్ద స్థాయిలో పెంచుకుంటూ తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ కళాశాల లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్, బొజ్జు, శ్యామ్, రాథోడ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లిలలిత జయంతి వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ గాన కోకిల,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరిగీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని,ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు.తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి,బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు తంగళ్లపల్లి రవికుమార్,బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్,ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న,కైరంకొండ వెంకటేష్,బీసుకుంట్ల సత్యనారాయణ,సబర్కర్ వెంకన్న,కూర శివ,పర్వతి దశరథ యాదవ్,రంజిత్ యాదవ్,ముత్తు , మధుకర్ యాదవ్, పుట్ట శివయాదవ్, భాగ్యరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ వై ఎఫ్ రెండోవ మహాసభలకు బయలుదేరిన మండల నాయకులు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలు యాదగిరిగుట్టలో జరుగు మహాసభకు బయలుదేరిన ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి జండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వార సత్వాన్ని పుణికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలకు వేదికగా ముందుకు సాగుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి సుద్దాల సాయికుమార్ ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి నాయకులు మేడి దేవేందర్ నార్కట్పల్లి మచ్చగిరి మామిడికాయల నరేష్ నూకల ఉదయ్ అంతటి రాము చిరబోయిన శంకర్ రచ్చ శివరాజ్ బొడ్డు గౌతం కందుకూరి సాయితేజ బాలగోని మచ్చగిరి ప్రశాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం పిఎసిఎస్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మిక తనిఖీనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎండాకాలంలో రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలి,ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు తప్పనిసరిగా ధాన్యం దగ్గరే ఉండి ధాన్యాన్ని చూసుకుంటారు కాబట్టి రైతులు బయటికి వెళ్లే పరిస్థితి ఉండదు,రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చల్లని మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి రైతుల కోసం ప్రత్యేకంగా మజ్జిగ అందించాలని కోరారు.రైతులకు మజ్జిగ పంపిణీ చేస్తా అని ముందుకు వచ్చిన రైతు వెంకటేష్ సహకారంతో రైతులుకి మజ్జిగ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ మజ్జిగ పంపిణీ చేసిన రైతు వెంకటేష్ ని మరియు వారి తండ్రిని ఇద్దరిని కలెక్టర్,కలిసి సన్మానముచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి, అంతర్గాం మండలాల కు చెందిన గ్రామ అధ్యక్షులతో సమీక్ష సమావేశం

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి అంతర్గాం మండలాలకు చెందిన గ్రామ అధ్యక్షులతో గూగుల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అదే విధంగా చూడాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ సమీక్ష సమావేశంలో గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజల సమస్యలు మొదలైన అంశాలపై ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామస్థాయి నాయకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడైన పేదవాడికి నివాస గృహం లభించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కరి కూడా మినహాయించకుండా, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి మంజూరు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం, అని స్పష్టం చేశారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామస్థాయికి చేరాలని, అందులో పాలకుర్తి మండలాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ మీటింగ్ లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన నేటితో ముగియనున్నది

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

### రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్, (శుభోదయం న్యూస్)రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన బుధవారంతో ముగిసిపోనున్నది. బుధవారం పలు బ్యాంకు శాఖలు పాల్గొనబోతున్న నేపధ్యంలో అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసేందుకు నగర పాలక అధికారులు ఏర్పాట్లు చేశారు . తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖ), బ్యాంక్ ఆఫ్ ఇండియా ( జ్యోతి నగర్ శాఖ), హెచ్ డి ఎఫ్ సి (రామగుండం శాఖ, గోదావరి ఖని శాఖ) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , ఇండియన్ బ్యాంక్, ఐ సి ఐ సి సి బ్యాంక్, కె డి సి సి , యాక్సిస్ బ్యాంక్ తో పాటు మిగిలిపోయిన అన్ని ఇతర బ్యాంకు శాఖల అధికారులు ఈ ధరఖాస్తుల పరిశీలనా కార్యక్రమంలో పాలుపంచుకొనున్నారు. అభ్యర్థులు ఒరిజినల్ పాన్ , బ్యాంక్ పాస్ బుక్ , ఆధార్, ఆహార భద్రత కార్డు/ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ధరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో హాజరు కావాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), కమీషనర్(ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఒక ప్రకటన లో కోరారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)పెద్దపెల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన జస్టిస్ సునీతా కుంచాల ను మంగళవారం జిల్లా కోర్టు లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

## : "మేడే" పోరాట దినం స్ఫూర్తితో ముందుకు సాగాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్)ప్రపంచ కార్మిక దినోత్సవం మే1న మేడే నిర్వహించాలని ఈరోజు కరపత్రాలను గోదావరిఖని సిఐటియు ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి గారు మాట్లాడుతూ రోజుకు 18 గంటలు పని చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ రోజుకు 8 గంటల పని దినం కోసం,1886 సంవత్సరంలో అమెరికా దేశంలో, చికాగో నగరంలో, హె మార్కెట్ వద్ద సమ్మెలో భాగంగా ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులపై అక్కడి ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం కాల్పులు జరపడంతో అనేక మంది కార్మిక నాయకులు అమరులయ్యారని, ఆ రక్తం మడుగులో తడిసిన కార్మికుని చొక్కాని పైకి ఎగరేయడంతో అదే ఎర్రజెండాగా ఆవిర్భవించిందని అన్నారు. అక్కడ ఎగిరిన ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులు, సౌకర్యాలు, చట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి కష్టజీవులకు అండగా ఉందని అన్నారు. అందుకే మేడేను ఉత్సవంగా కాకుండా పోరాట దినంగా నిర్వహించాలని అన్నారు. చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాట స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక వర్గం ఎర్ర జెండా అండతో తిరుగుబాటు చేసిందని, భారత దేశంలో కార్మిక వర్గం స్వాతంత్యానికి ముందు, తర్వాత అనేక పోరాటాలు, సమ్మెలు, త్యాగాలు, ఉద్యమాలు నిర్వహించి 29 కార్మిక చట్టాలను సాధించిందని అన్నారు. మే డే రోజున జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డు, బస్తి స్థాయిలో మేడే జెండాలు ఆవిష్కరించాలని, మండల, పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు సభలు నిర్వహించి, చికాగో అమరుల స్ఫూర్తితో వర్గ పోరాటాలకు సన్నద్ధం కావాలని, ఎర్రజెండా ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా మేడే నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎం.సారయ్య, టాక్సీ అడ్డా అధ్యక్షులు మల్లేష్, నాయకులు మహేందర్, మొగిలి,రవి,తిరుపతి, సాయి,ఆర్.తిరుపతి,శ్రీనివాస్,బేతి రవి,సంజీవ్,జనార్దన్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని కండిస్తూ పెద్దపల్లిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బంద్ పిలుపు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ -29: మంగళవారం కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగు జిల్లా పహల్గాం గ్రామంలో సాధారణ పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది పౌరులను హత్య చేసినరు పెద్దపల్లి పట్టణ పట్టణ ప్రజలు పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ఖండిస్తూ సంతాపం తెలియజేసారు అలాగే దాడిలో గాయపడ్డ వారిని త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం ఈ దాడిలో నిరసనగా మంగళవారం రోజున ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బందును నిర్వహించడం




జరిగినది వ్యాపార వర్గాలు కూడా లాక్ డౌన్ మాదిరిగా బందు నిర్వహించారు సోదర భావంతో శాంతియుతంగా జీవించే భారతదేశంలో తీవ్రవాదానికి స్థానం లేదు. తీవ్రవాదాన్ని అణిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా మా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందని కోరుచున్నాము. పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని. ఈ బందుకు సహకరించిన పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న వివిధ యూనియన్ సభ్యులకు ప్రతి షాప్ యజమానికి కూరగాయల మార్కెట్ పెద్దపల్లి ఆటో ఓనర్లకు ఆటో యూనియన్ కు లారీ యజమానులకు వ్యాన్ యజమానులకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ లో మాకు సహకరించిన సంఘాలకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## పహల్గామ్ లో హిందు పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడులను నిరసిస్తూ పెద్దపల్లి పట్టణంలో బంద్ కు బీజేపీ మద్దతు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ -29: భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి బీజేపీ ఆధ్వర్యంలో దాడిలో మరణించిన పౌరుల ఆత్మలకు శాంతి చేకూరాలని స్వచ్ఛందంగా బంద్ కి మద్దత్తు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పల్లె సదానందం అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో 370 ఆర్టికల్ రద్దు తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే. పక్కనే ఉన్న పాకిస్తాన్ దుర్బుద్ధితో కాశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపి మారణహోమం సృష్టించాలని ప్రయతిస్తున్నారని. కానీ వారి ప్రయత్నాలను భారత ప్రధాని నరేంద్రమోదీ వారి ఆట కట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని దేశ రక్షణ కోసం ఎంత దూరం వెళ్లేందుకైన సిద్ధమని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో శివంగారి సతీష్. పర్శ సమయ్య. వెల్లంపల్లి శ్రీనివాస్.తుడి రవి. మౌటమ్ నర్సింగం.మంథని కృష్ణ. మొర మనోహర్ సంతోష్.విజయ్.బండ కరుణాకర్.మిట్టపల్లి వెంకటేశం. ఫహీమ్. సందీప్, రామగిరి అఖిల్ వెంకటేష్. తదితరులు పాల్గున్నారు.

## : తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షులుగా అంకాల వెంకటేశ్వర్లు ప్రకటించిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, శుభోదయం న్యూస్: దర్శి మండలం వెంకటాచలం పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంకాల వెంకటేశ్వర్లు వెంకటాచలం పల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గ్రామ పార్టీ అధ్యక్షులుగా అంకాల వెంకటేశ్వర్లను ప్రకటించింది. గత 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం గ్రామంలో అహర్నిశలు కృషి చేస్తున్న అంకాల వెంకటేశ్వర్లను గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన వెంకటేశ్వర్లకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఐటిడిపి అంజి, దర్శి నియోజకవర్గంలో క్లస్టర్ ఇంచార్జ్ నానబాల అంకయ్య మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీటీ అండగా మేమున్నాం.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం/:ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి కలిసి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆర్డీటీ కార్యాలయంలో చర్చించారు.ఆర్డీటీకి ఎఫ్.సిఆర్ఏ రెన్యూవల్ పై చర్చించిన ఎమ్మెల్యే ప్రసాద్,దీనిపై ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితిని వివరిస్తామన్నారు.ఆర్డీటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి కేంద్రానికి వివరిస్తాంమనీ, ఈ సంస్థ సేవలు ఆగిపోతే వేలాది మంది ఇబ్బంది పడుతారన్నారు.కచ్చితంగా దీనిపై కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మండల కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి, మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ అబ్జర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.అనంతరం జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమాయకపు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది కాబట్టి ప్రతి కార్యకర్త పదవుల కోసం కాకుండ పార్టీ బలోపేతానికి పనిచేయాలన్నారు.పార్టీ సంస్థాగత నిర్మానంలో,కమిటీల ఏర్పాటులో క్షేత్రస్థాయిలో పరిశీలించి బస్తి స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ ప్రతిష్టాత్మక నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు..ఏఐసీసీ అగ్రనాయకులు సోనియ గాంధీ, మల్లిఖార్జున్ ఖార్గే , రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సిడబ్ల్యూసి సమావేశంలో సంఘటీత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ పునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేత నిర్ణయాలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు..కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు ఉన్నత పదవులు ధక్కేలా చూడాలన్నారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపీటీసీలు,మాజీ కార్పొరేటర్స్,మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## కామన్ సివిల్ కోడ్ అనే దుర్మార్గ చట్టం ఎస్సీ ఎస్టీ చట్టాలను తొలగించే ప్రయత్నం జరుగుతోంది జాగ్రత్త -ఉమర్ ఫారూఖ్ ఖాన్ పిలుపు

మడకశిర దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.ఆర్ హనుమంతు ఆధ్వర్యంలో సామ్రాట్ అశోక చక్రవర్తి,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ముప్పై ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు విశేషంగా కృషి చేసిన వారికి మరియు సమాజ సేవ చేస్తున్న సామాజిక కార్యకర్తలకు అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని అంబేద్కర్ సేవా పురస్కారం ప్రధానోత్సవం కార్యక్రమంమడకశిరలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నగారా మరియు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ప్రసంగిస్తూ మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా జరపటం హర్షణీయం అని అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ముస్లిం సామాజిక వర్గం దళితులకు అణగారిన సామాజిక వర్గాలకు బాసటగా ఉందని మహాత్మా జ్యోతిరావు పూలే కుటుంబానికి

# : మర్డర్ కేసు నిందుతుల అరెస్ట్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)తేది:28.04.2025 నాడు మద్యాహ్నం అందాద 2.30 గంటలకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నందు పిర్యాది భర్త అయిన/ మృతుడు/ పోలం కుమార్, తండ్రి పేరు: మల్లయ్య, కులం:యాదవ్, వయస్సు: 35 సంవత్సరాలు, గ్రామం అప్పన్నపేట అనునతడిని దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్, వేల్పుల శైలజ లు కత్తితో పొడిచి చంపినారు అని పిర్యాదురాలు అయిన పోలం అనిత దరకాస్తు ఇవ్వగా అదే రోజు పెద్దపల్లి పోలిస్ స్టేషన్ నందు సి ఆర్ నెంబర్.196/2025 యు/ సెక్షన్ 103(1) %తీ/ష 3(5) దీచీూ% క్రింద కేసు నమోదు చేయనైనది. కేసు పూర్తి వివరములు:మృతుడు పోలం కుమార్, తండ్రి పేరు: మల్లయ్య, కులం:యాదవ్, వయస్సు: 35 సంవత్సరాలు, గ్రామం అప్పన్నపేట అనునతను ట్రాక్టర్ నడుపుకుంటూ జీవిస్తాడు. నేరస్తులు దొంగతుర్తి గ్రామానికి చెందిన భార్య భర్తలు 1) వేల్పుల సంతోష్, తండ్రి పేరు మొండయ్య వయసు 31 సంవత్సరాలు కులం యాదవ్, 2) వేల్పుల శైలజ, భర్త పేరు సంతోష్ వయసు 28 సంవత్సరములు మృతునికి వరసకు సడ్డకుడు మరియు మరదలు అవుతారు. గత కొన్ని రోజులుగా మృతుడు మరియు శైలజ లు సన్నిహితంగా ఉండడంతో శైలజ ఫోన్ ద్వారా వారిరువురు ఫోన్ లో మాట్లాడుకుంటున్నారని గుర్తించిన సంతోష్ వారి మధ్య అక్రమ సంబంధం ఉందని భావించి అతని భార్య శైలజ ను మందలించగా ఆమె అతనికి భయపడి కుమార్ తన వెంట పడుతున్నాడని తెలిపి అప్పటి నుండి మృతుడైన కుమార్ కు దూరంగా ఉంటున్నది. సంతోష్ తన భార్య జోలికి వస్తే భాగుండదని కుమార్ ను కుడా బెదిరించడం జరిగినది. ఈ క్రమంలో మృతుడు తనకు శైలజ కు మధ్య సంబంధం ఉందని వారి బంధువులతో చేపుతున్నాడని మరియు అతను శైలజకు ఫోన్ చేస్తున్నాడని కోపం పెంచుకున్న నిందితులు అతడిని చంపితే గాని వారి సమస్యకు పరిష్కారం ఉండదని, లేకుంటే బంధువుల మద్య పరువు పోతుందని భావించినారు. అతడిని చంపడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్న సంతోష్ కు నిన్న తేది:28-04-2025 నాడు ఉదయం అందాద 11 గంటలకు కుమార్ ఫోన్ చేయగా, అతనితో కూర్చొని మాట్లాడుకుందాం అని చెప్పి పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కు రమ్మని చెప్పగా మృతుడు తన కారులో మద్యాహ్నం అందదా 1 గంటలకు అక్కడికి చేరుకున్నాడు. సంతోష్ తన భార్య శైలజకు ఫోన్ చేసి ఇట్టి విషయాన్ని ఆమెకు తెలిపి అక్కడ ఎలాగైనా కుమార్ ను చంపుదామని తెలపగా ఆమె దొంగతుర్తి నుండి బస్సు లో పెద్దపల్లి మజీద్ చౌరస్తా కు చేరుకోగా అప్పటికే వారి పథకం ప్రకారం పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గరలో కత్తిని కొన్న సంతోష్, బైక్ పై శైలజను ఎక్కించుకొని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకువచ్చి, మద్యహ్నం అందదా 2.30 గంటలకు సంతోష్ మృతుడైన కుమార్ తో గొడవపడి అతడిని చంపే ఉద్దేశంతో తను తెచ్చుకొన్న కత్తి తో కుమార్ మెడ పై మొదటగా పొడవగా, శైలజ అతడి చేయ్యిలను పట్టుకోగా సంతోష్ కత్తితో కుమార్ మేడపై, చాతిపై, మొకం పై పొడిచినాడు, అతను తప్పించుకునే క్రమంలో శైలజకు మరియు కత్తి పిడి వుడగా సంతోష్ లకు కూడా చేతికి గాయాలు అయినాయి.ఆతర్వాత సంతోష్ మృతుడైన కుమార్ ను క్రింద పడేసి పెన్ తో చాతిపై మరియు పొట్ట భాగంలో పోడిసినాడు.ఆతర్వాత సంతోష్, క్రింద పడి ఉన్న కుమార్ పొట్టపై, మేడపై కాళ్ళు పెట్టి నిల్చొని ఉండగా ఆ దగ్గర్లో ఉన్నవారు ఫోన్లో వీడియో తీస్తుండగా అది గమనించి మృతుడు చని పోయినాడని భావించిన సంతోష్ తన భార్య తో కలసి అక్కడి నుండి పారిపోయినారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు మద్యహ్నం 3 గంటలకు పెద్దపల్లి , కె. ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలసి దొంగతుర్తి కి వెళ్లి నిందుతులను వారి ఇంటి వద్ద అరెస్ట్ చేయడం జరిగినది. నిందుతుల వద్ద నుండి నేరం చెయ్యడానికి ఉపయోగించిన కత్తి, రక్తం మరకలు గల బట్టలు, రెండు మొబైల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకోనైనది.

## తిరుమలలో గదుల బుకింగ్ ఇంత సులభమా?



**అమరావతి,:** శ్రీవారి భక్తులకు తిరుమల కొండపై గదులు దొరకడం అసాధ్యమనే ప్రచారం చాలా మంది భక్తుల్లో ఉంది. కానీ, తితిదే అధికారులు మాత్రం అలాంటిదేమీ లేదని సులభంగానే గదులను బుక్ చేసుకోవచ్చని చెబుతున్నారు. ఈ విషయంపై తితిదే అధికారులు ఒక వీడియోను కూడా షేర్ చేశారు. ఇందులో తిరుమలలో అందుబాటులో ఉన్న గదులను ఎలా బుక్ చేసుకోవచ్చో వివరించారు. ఈ వీడియో ప్రకారం.. తిరుమలకు వచ్చిన భక్తులు గదుల కోసం తిరుమల బస్టాండ్ దగ్గర ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ (సీఆర్ఓ)కు వెళ్లి అక్కడ ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, దర్శనం టిక్కెట్, మొబైల్ నంబర్ తదితర వివరాలతో ఒక దరఖాస్తు ఫామ్‌ను నింపాల్సి ఉంటుంది. ఆ తర్వాత కార్యాలయ సిబ్బందికి దాన్ని అందిస్తే వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన 30 నిమిషాల్లో మీ రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరుకు మనకు కేటాయించిన గది వివరాలతో కూడిన ఎస్ఎంఎస్ వస్తుంది. ఇక సీఆర్వో కార్యాలయం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పని చేస్తుంది. అయితే, ఈ గదుల కేటాయింపు మాత్రం తొలుత వచ్చినవారికి మాత్రే ఇస్తారు. సింగిల్ వ్యక్తికి గది ఇవ్వరు. కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండాల్సివుంది. అలాగే, గదుల బుకింగ్ కోసం ఎలాంటి అడ్వాన్స్ సొమ్మును చెల్లించాల్సిన అవసరం కూడా లేదు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం.. క్రోమా షోరూమ్‌లో ఎగసిపడిన మంటలు



ముంబై: ముంబైలోని బాంద్రాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున బాంద్రా వెస్ట్‌లోని లింక్ స్క్వేర్ షాపింగ్ మాల్ బేస్‌మెంట్‌లో ఉన్న క్రోమా షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షో రూమ్ మొత్తం వ్యాపించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. మంటలు క్రమంగా మాల్ మొత్తానికి విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 12 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉదయం 4.11 గంటలకు అగ్నిప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిందని ముంబై ఫైర్ బ్రిగేడ్ వెల్లడించింది. రెండు గంటల్లోనే మంటలు బిల్డింగ్ మొత్తానికి ప్రమాదకర స్థాయికి వ్యాపించాయన్నారు. జీం3గా ఉన్న షాపింగ్ మాల్ భవనంలో మొదటి మూడు అంతస్తుల్లో క్రోమా షోరూమ్ ఉన్నదని చెప్పారు. దీంతో మంటలు వేగంగా బిల్డింగ్ మొత్తానికి వ్యాపించాయని తెలిపారు. 12 మోటార్ పంపుల సాయంతో సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితోపాటు పోలీసులు సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని చెప్పారు.

## పాకిస్తానీయులు భారత్ వీడేందుకు చివరి రోజు..



**న్యూఢిల్లీ,:** కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే భారత్ లో నివసిస్తున్న పాకిస్తానీయుల వీసాలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నిర్దేశిత గడువులోపు దాయాది దేశ పౌరులు భారత్ విడిచి వెళ్లాలని తెలిపింది. పాకిస్తాన్ దేశస్థులు భారత్ ను వీడేందుకు ఏప్రిల్ 29 చివరి రోజు.. మెడికల్ వీసాలపై వచ్చిన వారికి కూడా ఇవాళ డెడ్ లైన్.. దేశం విడిచి వెళ్ళిపోవాలని, లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాక్ పౌరులు తమ దేశానికి వెళ్లిపోతున్నారు. ఇక, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో తెలంగాణ పోలీసులు సైతం అలర్ట్ అయ్యారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్‌లో నమోదైన పాకిస్తాన్ పౌరుల వివరాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే డీజీపీ జితేందర్ కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలను పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ లో ఉన్న పాక్ పౌరులు తమ దేశానికి వెళ్లిపోవాలి.. లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. కాగా, ఇప్పటికే నలుగురు పాకిస్తానీలు హైదరాబాద్ వదిలి పెట్టి వెళ్లిపోగా.. వారిలో ఒక పురుషుడు, ఒక మహిళ ఆమె కూతురు, మరో మహిళ ఉన్నారు.

## ఆధిక్యంలో దూసుకెళ్తున్న మార్క్ కార్నీ పార్టీ



**న్యూఢిల్లీ,:** అమెరికా వాణిజ్య యుద్ధం, కెనడాను అమెరికాలో ఒక రాష్ట్రంగా విలీనం చేస్తామంటూ ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో కెనడియన్లు అప్రమత్తం అయ్యారు. తదుపరి ప్రధానమంత్రి కోసం కెనడియన్లు సోమవారం ఓటేశారు. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. మార్క్ కార్నీ నేతృత్వంలోని లిబరల్ పార్టీ ప్రస్తుతం ఆధిక్యంలో దూసుకెళ్తోంది. పలుచోట్ల లిబరల్స్, కన్జర్వేటివ్‌ల మధ్య తీవ్రపోటీ నెలకొంది. నువ్వానేనా? అన్నట్టుగా పోటీపడుతున్నాయి. ప్రస్తుతం లిబరల్ పార్టీ 59 స్థానాల్లో విజయం సాధించింది. మరో 101 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తోంది. కెనడా పార్లమెంట్‌లో మొత్తం 343 స్థానాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకకు 172 మంది సభ్యులు అవసరం. కెనడాలో 4 పార్టీలు ఎన్నికల బరిలో నిలిచాయి. లిబరల్ పార్టీ, కన్జర్వేటివ్ పార్టీ, న్యూ డెమోక్రాట్స్), బ్లాక్ క్యూబెకోయిస్ ఉన్నాయి. ప్రస్తుతం లిబరల్ పార్టీ దేశంలో అధికారంలో ఉంది. ఆ పార్టీకి 152 స్థానాలున్నాయి. ప్రతిపక్షంలో కన్జర్వేటివ్ పార్టీ ఉంది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో లిబరల్ పార్టీ 189 సీట్లు గెలుచుకుని ఘన విజయం సాధించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. దీంతో మార్క్ కార్నీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. కన్జర్వేటివ్ పార్టీ సైతం గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించే ఛాన్సుంది. జనవరి 6 ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మార్క్ కార్నీ ప్రధాని అయ్యారు. రెండుసార్లు సెంట్రల్ బ్యాంకులకు గవర్నర్‌గా మార్క్ కార్నీ పనిచేశారు. మార్చిలో కెనడా లిబరల్ పార్టీ నేతగా ఎన్నికైన తర్వాత దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. వెంటనే ఆయన సార్వత్రిక ఎన్నికలకు పిలుపునిచ్చారు. కెనడాలో ఈ ఏడాది అక్టోబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ప్రధాని మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చారు. ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# దపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం






వనపర్తి జిల్లా ప్రతినిధి, 29 ఏప్రిల్: గాంధీ గారి అహింసవాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ అన్నగారి కుమార్తె వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని ఎమ్మెల్యే అన్నారు కుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవెయ్యాలని ఎమ్మెల్యే సూచించారు విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు ధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గంలో ఒకేరోజు 1000 కోట్ల పనులకు



గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని మరికొద్ది రోజుల్లోనే మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురాబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు అనంతరం సభ ప్రాంగణం నుంచి భగీరథ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా రాజీవ్ గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా వరకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం భారీ ర్యాలీని నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో %ూజజ% అధికార ప్రతినిధి కేశం నాగరాజు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ జాన్ మొహమ్మద్ నసీర్ సంజీవ్ ముదిరాజ్


గౌరీ సతీష్ ల తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్య నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాముడు, మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లోపాలు సరిదిద్దాలి




ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డిఎస్‌సి-2025 నోటిఫికేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు ఏప్రిల్ 20న వెలువడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ రాకతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. మొత్తం 16,347 పోస్టులను ప్రభుత్వం భర్తీకి ఉపక్రమించడం స్వాగతించదగినది. కాగా నోటిఫికేషన్‌లో లోపాలు ఉద్యోగార్థులను కలవరపెడుతున్నాయి. పలు సందిగ్ధాలకు, గందరగోళానికి గురి చేస్తున్నాయి. మెగా డిఎస్‌సి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన నాటి నుంచి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి డిమాండ్ ముందుకొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరు శాతం గిరిజనులకే ఇచ్చేందుకు ఉద్దేశించిన జిఒ నెం.3 ని తాము అధికారంలోకొస్తే పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడేమో ఆ ప్రస్తావన లేకుండా డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ పోస్టులు భర్తీ చేయ నిశ్చయించడం చూస్తుంటే ఎన్నికల్లో గిరిజన నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని మర్చిపోయినట్లే కనిపిస్తోంది. డిఎస్‌సిలో 1,600 పోస్టుల వరకు ఏజెన్సీలో వస్తాయి. వాటిని ఇతర ప్రాంతాల వారితో నింపితే స్థానిక గిరిజన యువతకు తీరని అన్యాయం వాటిల్లుతుంది. ఇది రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంత గిరిజనుల హక్కులను కాలరాయడమే. యువత ఆందోళన బాట పట్టారు. మే 2న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. వారి ఆందోళనలతోనైనా జిఒనెం.3ని పునరుద్ధరించి ఎన్నికల హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి కోసం ఆర్డినెన్స్ తేవాలి. డిఎస్‌సి అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తున్న మరో అంశం మార్కుల అర్హత. ఎస్‌టి, ఎస్‌సి, బిసి, వికలాంగులకు తప్పనిసరిగా 45 శాతం మార్కులుండాలన్న నిబంధన ఆయా తరగతుల అభ్యర్థులకు నష్టం కలిగిస్తుంది. ఇంటర్‌లో, డిగ్రీలో, పి.జి.లో 40 శాతం మార్కులొచ్చిన వారు డైట్, బిఇడి చేశారు. టెట్‌లో ఉత్తీర్ణత పొంది ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించారు. కాగా ఇప్పుడు 45 శాతం మార్కులను అర్హతగా పేర్కొనడం వలన వీరందరూ అన్యాయానికి గురవుతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులను ఉద్యోగానికి దూరం చేసే, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే 'మార్కుల' నిబంధనను సడలించాలని ఉద్యోగార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అభ్యర్థులను బాధిస్తున్న మరో ముఖ్యాంశం వయో పరిమితి. ఏడేళ్లుగా డిఎస్‌సి లేదు. ఉద్యోగం కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వారి వయసు మీరిపోయింది. ఈ తరుణంలో వయో పరిమితి 47 ఏళ్లు చేయాలన్న డిమాండ్ సహేతుకమైనది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలి. అభ్యర్థులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని, ఒక జిల్లాకు ఒకే పేపర్ ఉండాలన్న కోర్కెలూ వ్యక్తమవుతున్నాయి. మెగా డిఎస్‌సి కోసం కూటమి ప్రభుత్వం తొలి సంతకం చేసి దాదాపు పది నెలలైంది. నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా నోటిఫికేషన్ వచ్చింది. కసరత్తుకు బోల్డంత సమయం తీసుకుంది. విద్యాహక్కు చట్టం, హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పోస్టులు భర్తీ కావాలని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. పాఠశాలల విలీనం, జాతీయ విద్యా విధానం అమలు వలన టీచర్ పోస్టులు తగ్గుతున్నాయన్న ఆవేదన నెలకొంది. కూటమి ప్రభుత్వం మాత్రం 16 వేల చిల్లర పోస్టులనే భర్తీ చేస్తోంది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతో లింకు పెట్టి కొన్ని నెలలపాటు నోటిఫికేషన్‌ను వాయిదా వేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణపై పాక్షికంగానే నిర్ధారణ చేశారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు చేస్తున్నారు. జనగణన పూర్తయ్యాక జిల్లా యూనిట్ అని చెబుతున్నారు. ఎస్‌సి వర్గీకరణ పద్ధతి ప్రకారం జరగలేదంటూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు పడ్డాయి. వాటిపై కోర్టులు ఏం నిర్ణయాలు తీసుకుంటాయో వేచి చూడాలి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు 1న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తారు. ఇంతా చేసినా విద్యా సంవత్సరంలో రెండు నెలలు గడిచిపోతాయి. ఏమైనా అవాంతరాలొస్తే ఇంకెంత ఆలస్యమవుతుందో! నోటిఫికేషన్‌లో లోపాలను సరిదిద్ది రీనోటిఫికేషన్ ఇచ్చి తమకు న్యాయం చేయాలన్న అభ్యర్థుల డిమాండ్‌ను అంగీకరించడం ప్రభుత్వ ధర్మం!

# తీర్పులు అనుకూలంగా లేకపోతే సుప్రీంనే బెదిరిస్తారా?



ఇటీవల వక్ఫ్ సవరణ చట్టం 2025 విచారణ సందర్భంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల పట్ల కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం ధర్మాసనం వక్ఫ్ భూముల విషయంలో ఎవరి తరపున నిలుస్తోంది అన్న సందేహాన్ని బలంగా ప్రచారంలో పెడుతున్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై స్పందించే ముందు, న్యాయ వ్యవస్థ పాత్రను సరైన దృక్పథంతో విశ్లేషించడం అవసరం. వక్ఫ్ చట్టంపై కోర్టు చేసిన వ్యాఖ్యలు విచారణలో భాగంగా వచ్చిన ప్రశ్నలే కానీ, మత పక్షానికో, రాజకీయ పక్షానికో అనుకూలంగా ప్రతికూలంగా చేయబడినవి కావు. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగం. తుది తీర్పు ఇంకా రావలసి ఉంది.

### ఘటన స్థాయిని బట్టే స్పందన..

ఇటీవలే తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆక్షేపణలు ఇదే విషయాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులపై గవర్నర్




ఆలస్యంగా స్పందించడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది సూత్రాలకు కట్టుబడి న్యాయం చెప్పే కోర్టు ధోరణికి ఉదాహరణ. ఇక 'మణిపూర్ విషయంలో కోర్టు తీవ్రంగా స్పందించింది, కానీ పశ్చిమ బెంగాల్‌లో అటువంటి స్పందన ఎందుకు లేదు' అనే విమర్శలు చేస్తున్నారు. ఇక ఆయా రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలకు పరస్పరం పోలికే లేదు. మణిపూర్లో జరిగిన ఘోరం, మహిళలపై సామూహిక లైంగికదాడి, నగ్నంగా నడిరోడ్డుపై వదిలేయడం, సామాజిక అస్థిరత మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగిన అశాంతి - ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనకు అత్యంత దారుణ ఉదాహరణలు.. సుప్రీంకోర్టు స్పందన కూడా ఆ ఘాతుక స్థాయికి తగినట్టుగానే తీవ్రంగా వ్యక్తమైంది.

### విశ్లేషణ అవసరం!

పశ్చిమ బెంగాల్‌లో చోటుచేసుకున్న ఎన్నికల హింస, పోలీసు వ్యవస్థ వైఫల్యం వంటి అంశాలు కోర్టు విచారిస్తోంది. కానీ రెండింటికీ ఒకే స్థాయిలో, ఒకే తీరు స్పందించాలన్న తర్కం అర్థరహితం. న్యాయవ్యవస్థ ప్రతి అంశాన్ని దాని దృఢత, స్థితిగతుల మేరకే పరిశీలిస్తుంది. ఎప్పుడూ ఒకే తీరుగా, ఒకే స్థాయిలో స్పందించదు. మణిపూర్ విషయంలో సుప్రీంకోర్టు స్పందించకపోతే, బాధిత మహిళలకు న్యాయం ఎక్కడి నుంచి లభిస్తుంది ఇది ఆలోచించాల్సిన విషయం కాదా! వక్ఫ్ సవరణ చట్టం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసి వ్యాఖ్యలను మతపరమైన కోణంలో చూస్తున్నారు. కానీ, అది భూయాజమాన్యం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ బాధ్యత వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలకు సంబంధించిన చర్చ. ఈ నేపథ్యంలో కోర్టు ప్రశ్నలు చాలా సహజమైనవి. అవి మత వ్యతిరేకమైనవి కాదు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సమీక్షకు తావిస్తే తప్పు కాదు. కోర్టు తీర్పులను, వ్యాఖ్యలను నిందించే ముందు, వాటిలోని గంభీరతను, అవసరాన్ని గుర్తించాలి. విమర్శలకంటే విశ్లేషణ అవసరం అదే ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మార్గం. న్యాయవ్యవస్థ ప్రశ్నకు అతీతం ఏంకాదు. విమర్శ ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అవసరమే! అయితే అది వివేచనతో, విజ్ఞతతో ఉండాలి. లేకపోతే న్యాయం అన్న భావనే అపహాస్యం పాలయ్యే ప్రమాదం ఉంది.

## ఇందిరమ్మ ఇళ్ల కొత్త నిబంధనలు.. లబ్ధిదారుల్లో గందరగోళం




హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో గందరగోళం నెలకొంది. తమకు నచ్చిన విస్తీర్ణంలో ఇళ్లు కట్టుకోవచ్చని గతంలో చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు అందుకు ఒప్పుకోవడం లేదు. 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఇళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఆర్థిక సాయం అందుతుందని అధికారులు చెబుతున్నారు. ఫస్ట్ ఫేజ్‌లో 70,122 ఇళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటికే 2,800 మంది పునాది వరకు నిర్మాణం చేపట్టారు. వీరిలో సుమారు 300 మంది 600 చదరపు అడుగులకు మించి ఇళ్లు నిర్మిస్తున్నారు. అధికారులు కొత్తగా జారీ చేసిన నిబంధనలపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద.. ఇంటిని 600 చదరపు అడుగుల్లోపు నిర్మిస్తేనే ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ స్పష్టం చేశారు. 600 దాటితే పథకానికి అనర్హులని తెలిపారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను 400 నుంచి 600 ఎస్ఎఫ్‌టీ లోపే నిర్మించాలని సూచించారు. 600 చదరపు అడుగుల దాటితే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అనర్హులు అవుతారని తెలిపారు.

## బ్రదర్ కేటీఆర్.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా



తాడేపల్లి: జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయపడిన మాజీ మంత్రి కేటీఆర్ త్వరగా కోలుకోవాలని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆకాంక్షించారు. ఈ మేరకు వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. బ్రదర్ కేటీఆర్.. మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను అని వైఎస్ జగన్ పోస్టు చేశారు. ఇక, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయపడ్డారు. దీంతో, కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని కేటీఆర్‌కు వైద్యులు ఆయనకు సూచించారు. ఈ విషయాన్ని కేటీఆర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. వైద్యుల పర్యవేక్షణలో రికవరీ అవుతున్నట్లు పేర్కొన్నారు. త్వరగా కోలుకొని రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న పలువురు నేతలు, అభిమానులు కేటీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పోస్టులు పెడుతున్నారు.

## పహల్గాం ఉగ్రదాడి.. కేంద్రం కీలకనిర్ణయం..
## 48 టూరిస్టు ప్రాంతాల మూసివేత..




**న్యూఢిల్లీ,:** పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత మంగళవారం జరిగిన ఈ ఉగ్రదాడిలో 27 మందు టూరిస్టులు మృతి చెందారు. ప్రధానంగా మతం గురించి ఆరా తీసి హిందూ అని చెప్పగానే వాళ్లను గన్‌తో ఉగ్రవాదులు పేల్చివేశారు. పాకిస్తాన్ చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఈ ఘాతాకానికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఎల్‌ఓసి వద్ద కూడా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం వచ్చే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. ఇది మాత్రమే కాదు ఇప్పటికే సింధు జలాలను కూడా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నేపథ్యంలో కశ్మీర్‌కు చెందిన పలువురు మంత్రులు, నేతలు పిచ్చిప్రేలాపనలు చేస్తున్నారు. అణ్వాయుధాలు ప్రయోగించాల్సి ఉంటుంది, సింధు నది జలాల్లో నీరు పారకుంటే వారి రక్తం పారుతుందని భారత్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేస్తున్నారు. కీలక ఆధారాలు కూడా ఇప్పటికే ఎన్ఐఏ చేతిలో ఉంది. ఓ ఫోటోగ్రాఫర్ దాడి సమయంలో చెట్టుపైకి ఎక్కి వీడియోని తీశారు. అది ఇప్పుడు కీలకంగా మారింది. అయితే పహల్గాం టూర్‌కు వచ్చిన కొంత మందిపై టూరిస్టులపై ఉగ్రవాదులు దాడులు చేశారు. ముందస్తుగా రెక్కీ వేసి మతం ఆరా తీసి వారని గన్‌తో షూట్ చేసి చంపేశారు. ప్రధానంగా మగవాళ్లను లక్ష్యంగా చేసుకొని హిందూ అనగానే చంపేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కశ్మీర్ లోయలోని 48 టూరిస్టు ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం మూసివేసింది. మొత్తంగా 87 పర్యాటక ప్రాంతాలు ఉండగా అందులో సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలను ప్రస్తుతం టూరిస్టులకు అనుమతించడం లేదు. 48 చోట్ల సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని ఓపెన్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన టూరిస్ట్ ప్రాంతాల్లో మాత్రం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపింది. మరోవైపు హిందూ జలాల నిలిపివేత కారణంగా పాక్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ కు భారత్ సింధుజలాలను నిలిపివేసింది.ఈ క్రమంలో పాకిస్తాన్ ప్రభుత్వం అప్రమత్తమై ఎటు పాలు పోనీ దుస్థితిలో ఉంది. ఇక ప్రధాని షహబాజ్ షరీఫ్ దేశంలోని నీటి నిర్వహణ సదుపాయాల కోసం కమిటీ ఏర్పాటు చేసి అత్యవసర సమావేశం కూడా నిర్వహించారు. పరిష్కారంతోపాటు దీర్ఘకాలిక వ్యవసాయ అవసరాలు తీర్చేందుకు మార్గాలను ఈ కమిటీ ప్రతిపాదించింది. ఇదిలా ఉండగా ఎల్‌ఓసి వద్ద పాక్ గడిచిన నాలుగు రోజుల నుంచి కాల్పులు జరుపుతూనే ఉంది. సరిహద్దుల వెంట పాకిస్తాన్ ఆర్మీ వక్ర బుద్ధి చూపుతూనే ఉంది. నిన్న అర్ధరాత్రి కూడా కుప్వారా, బారముల్ల జిల్లాలోని అక్నూర్ సెక్టార్ లో ఆ దేశం కాల్పులకు తెగబడినట్లు సమాచారం. వీటిని సమర్థవంతంగా భారత సైన్యం కూడా తిప్పి కొడుతోందని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ సైన్యం రోజు సరిహద్దుల్లో కాల్పులు జరుపుతూనే ఉన్న సంగతి తెలిసిందే.

## యాప్ స్టోర్.. ఏడాదిలో రూ.44 వేల కోట్ల విక్రయాలు




**న్యూఢిల్లీ,:** టెక్ దిగ్గజం యాపిల్ యాప్ స్టోర్ ద్వారా గతేడాది రూ.44,447 కోట్ల విలువ చేసే డెవలపర్ల బిల్లింగులు, విక్రయాలు (ఉత్పత్తులు, సేవలు) నమోదయ్యాయి. యాపిల్‌కి కమీషన్లులాంటివి లేకుండా ఇందులో 94 శాతం భాగం నేరుగా డెవలపర్లు, వ్యాపార సంస్థలకే లభించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (అహ్మదాబాద్)కి చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ్ పింగళి నిర్వహించిన అధ్యయన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. నివేదికలోని అంశాల ప్రకారం గత అయిదేళ్లలో భారతీయ డెవలపర్లకు అంతర్జాతీయంగా వచ్చే ఆదాయాలు రెట్టింపయ్యాయి. ఫుడ్ డెలివరీ, ట్రావెల్, గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ తదితర రంగాలకు చెందిన యాప్‌ల వినియోగం గణనీయంగా పెరిగింది. గతేడాది భారతీయ డెవలపర్ల ఆదాయాల్లో దాదాపు 80 శాతం వాటా ఇతర దేశాల్లోని యూజర్ల నుంచే వచ్చింది. ఏడాది పొడవున యాప్ స్టోర్ నుంచి 75.5 కోట్ల సార్లు మన డెవలపర్ల యాప్‌లను యూజర్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. భారతదేశంలోని డెవలపర్ల సృజనాత్మకత, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో యాప్ స్టోర్ కీలక పాత్ర పోషిస్తుంది. యాపిల్ వ్యాపార నమూనాలో 'ఫ్రీ'మియం(ఉచితం) యాప్‌లు, పెయిడ్ యాప్‌లు, ఇన్-యాప్ పర్చేజ్‌లు లేదా సబ్‌స్క్రిప్షన్‌లతో కూడిన యాప్‌లు వంటి వివిధ మానిటైజేషన్ విధానాలు ఉన్నాయి. ఇది డెవలపర్లను వారి లక్ష్యాలకు అనుగుణంగా టార్గెటెడ్ ఆడియన్స్‌ను ఎంచుకునేందుకు వీలు కల్పిస్తుంది.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత..!

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కలిగించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.. దీనిపై కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారాయణ.. రాజధాని అమరావతికి చట్టబద్ధత కలిగించే దిశగా సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడతారన్నారు అని వెల్లడించారు మంత్రి నారాయణ.. చట్టబద్ధత విషయంలో రైతుల్లో ఉన్న ఆందోళన నిన్న సీఎం దృష్టికి రైతులు తీసుకు వచ్చారన్నారు నారాయణ.. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన.. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లును పరిశీలించారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాజధాని అమరావతి కాదని చెప్పింది.. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైందన్నారు.. ఇదే విషయాన్ని రైతులు సీఎం చంద్రబాబు దృష్టికి నిన్న తీసుకువచ్చారు.. న్యాయ పరమైన అంశాలు చర్చించి కేంద్రంతో మాట్లాడతా అని సీఎం చంద్రబాబు.. రైతులకు చెప్పారని వెల్లడించారు.. ఇక, ప్రధాని పర్యటనకు సంబంధించి పనులు దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు మంత్రి నారాయణ.. 41 వేల కోట్ల విలువైన పనులకు శంఖుస్థాపన గతంలో జరిగింది.. గత ప్రభుత్వం టెండర్లు రద్దు చేయలేదు.. న్యాయపరంగా ఇబ్బందులు వచ్చాయన్నారు.. మళ్లీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని పనులు ప్రారంభం అయ్యాయి.. 8 నెలలు నుంచి రాజధానిపై కసరత్తు చేస్తున్నాం అన్నారు.. మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీద పనులు మళ్లీ ప్రారంభం అవుతాయని తెలిపారు మంత్రి నారాయణ.. కాగా, ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ విభజన చట్టంలో పార్లమెంటు ద్వారా సవరణ చేసేందుకు అవకాశం ఉందేమో పరిశీలించి, చేయిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్న విషయం విదితమే.. ఈ అంశాన్ని ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళతానని.. రాజధాని ప్రాంత రైతులకు హామీ ఇచ్చారు. విభజన చట్టంలో రెండు తెలుగు రాష్ట్రాలకు పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని పేర్కొన్నారు.. ఇప్పుడు ఆ గడువు ముగియడంతో.. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసేందుకు ఇబ్బంది ఉండకపోవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్న విషయం విదితమే..

# రికార్డు స్థాయికి ప్రపంచ సైనిక వ్యయం

### 2024లో 2.7 ట్రిలియన్ డాలర్లు

ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యయం భారీగా పెరిగింది. మారుతున్న భౌగోళిక, రాజకీయ సంబంధాలు, యుద్ధాల నేపథ్యంలో ప్రభుత్వాలు సైనిక భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. 2024లో ప్రపంచ దేశాలు సైన్యానికి 2.7 ట్రిలియన్ డాలర్లను ఖర్చు చేశాయి. గాజా, ఉక్రెయిన్‌లపై యుద్ధం నేపథ్యంలో ముఖ్యంగా యూరప్, మధ్యప్రాచ్యంలో ఈ సైనిక వ్యయం అధికంగా పెరిగింది. తాజా వివరాలను స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిప్రి) నివేదిక తెలిపింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచాయి. 2023తో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఖర్చు 9.4 శాతం పెరిగింది. వరుసగా పదో సంవత్సరం కూడా సైనిక వ్యయంలో పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తతలకు అద్దం పడుతోంది.

### యూరప్‌లో ఊహించని పెరుగుదల

యూరప్ దేశాల్లో (రష్యాతో సహా) సైనిక వ్యయంలో అధిక పెరుగుదల కనిపించింది. ఉక్రెయిన్‌లో యుద్ధం, నాటో కూటమి పట్ల అమెరికా నిబద్ధతపై సందేహాల మధ్య 17 శాతం పెరుగుదల నమోదైంది. ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు సమయంలో సైనిక వ్యయాన్ని మించిపోయింది. ఇక రష్యా సైనిక వ్యయం 2024లో 149 బిలియన్ డాలర్లకు చేరుకుంది, ఇది 2023తో పోలిస్తే 38 శాతం పెరిగింది. ఇది రష్యా జీడీపీలో 7.1 శాతం. మొత్తం ప్రభుత్వ వ్యయంలో 19%. ఉక్రెయిన్ మొత్తం సైనిక వ్యయం 2.9 శాతం పెరిగి 64.7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది రష్యా వ్యయంలో 43 శాతం కాగా, ఆ దేశ జీడీపీలో 34 శాతం. 2024లో అత్యధిక సైనిక వ్యయం చేసిన దేశం ఉక్రెయిన్. రష్యా చేస్తున్న యుద్ధానికి ఉక్రెయిన్ ప్రస్తుతం తన పన్ను ఆదాయం మొత్తాన్ని సైన్యానికి కేటాయిస్తోంది. జర్మనీ కూడా సైనిక వ్యయాన్ని బాగానే పెంచింది. 28 శాతం పెరిగి, 88.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఇది



భారతదేశాన్ని అధిగమించి ప్రపంచంలో నాల్గో అతి పెద్ద దేశంగా నిలిచింది. పునరేకీకరణ తరువాత జర్మనీ ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేయడం ఇదే మొదటిసారి.

### వ్యయాన్ని పెంచిన చైనా

సైన్యానికి భారీగా ఖర్చు చేసే ప్రపంచంలోనే రెండో దేశమైన చైనా సైతం తన సైనిక బడ్జెట్‌ను పెంచింది. 7.0 శాతం పెరుగుదలతో చైనా సైనిక వ్యయం 314 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తన సైన్యాన్ని ఆధునీకరించడానికి, సైబర్ వార్‌ఫేర్ సామర్థ్యాలు పెంచుకోవడానికి, అణ్వాయుధాల విస్తరణలో విస్తృతమైన పెట్టుబడులు పెడుతోంది. ఆసియా మొత్తం సైనిక వ్యయంలో సగం వాటాను చైనానే కలిగి ఉంది.

### తగ్గేదే లేదన్న అమెరికా

ప్రపంచ పెద్దన్న అమెరికా కూ సైనిక వ్యయంలో వెనుకబడలేదు. మొత్తం ప్రపంచ సైనిక వ్యయంలో అమెరికా వాటా 37 శాతం గమనార్హం. ఇక 2024లో మొత్తం నాటో వ్యయంలో 66 శాతం అమెరికా పెట్టుబడులే. 2024లో 5.7 శాతం పెంచడంతో ఆ దేశ సైనిక వ్యయం 997 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అమెరికా నేతృత్వంలోని కూటమిలోని 32 సభ్యదేశాల మొత్తం సైనిక వ్యయం 1.5 ట్రిలియన్లకు పెరిగింది.


### 2025లో రక్షణకు అత్యధిక బడ్జెట్‌ను కేటాయించిన దేశాలు

అస్థిర, సంక్లిష్ట భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు తమ శక్తిని, పలుకుబడిని చాటుకునేందుకు సైనిక బలగాలను బలోపేతం చేసుకుంటున్నాయి. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ డేటా ప్రకారం అమెరికా, చైనా, రష్యా, భారత్, సౌదీ అరేబియాలు తమ సైనిక శక్తికి అత్యధిక బడ్జెట్ కేయటాంచిన మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి.

**యూఎస్ - 895 బిలియన్ డాలర్లు**
**చైనా - 266.85 బిలియన్ డాలర్లు**
**రష్యా - 126 బిలియన్ డాలర్లు**
**భారత్ - 75 బిలియన్ డాలర్లు**
**సౌదీ అరేబియా - 74.76 బిలియన్ డాలర్లు**

# ఏఐనా.. అంటే..

స్పెషల్ డెస్క్: ఓవైపు అగ్ర దేశాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వాడకం విస్తృతంగా కొనసాగుతుంటే ఆ దేశాలతో అన్ని రంగాల్లో పోటీపడుతున్న భారత్ మాత్రం ఏఐని అందిపుచ్చుకోవడంలో ఇంకా ప్రారంభ స్థాయిలోనే ఉన్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఏకంగా 60% మంది భారతీయులకు ఏఐ గురించి తెలియదని




టెక్నాలజీ దిగ్గజం గూగుల్, మార్కెట్ పరిశోధన సంస్థ కాంటార్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం తేల్చింది. ఈ అధ్యయనం ప్రకారం దేశంలో కేవలం 31% మందే జనరేటివ్ ఏఐ సాధనాలను వినియోగిస్తున్నారు.



### జీవితాల మెరుగుదల కోసం..

అత్యధికులకు ఇప్పటికీ ఏఐ గురించి తెలియకపోయినా తమ జీవితాలను మెరుగుపరచుకోవడానికి ఏఐ వంటి సాధనాలను ఉపయోగించాలనే కోరిక ఎక్కువ మందిలో ఉంది. మరింత ఉత్పాదకత పొందాలని 72% మంది, సృజనాత్మకతను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని 77% మంది, మరింత సమర్థంగా సమాచారాన్ని తెలియజేయాలని 73% మంది చూస్తున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా రాణించడానికి సహాయపడే సాధనాన్ని 75 శాతం మంది కోరుకుంటున్నారు.



### పారంభించడమూ తెలియదు..

పనిప్రదేశం లేదా తరగతి గదికి మించి భారతీయులు రోజువారీ పనుల్లో కూడా సహాయం కోసం ఆసక్తిగా ఉన్నారు. ప్రయాణ ప్రణాళిక నుంచి బడ్జెట్‌లను నిర్వహించడం వరకు 76% మంది తమ సమయం ఆదా చేయడంలో సహాయం కోరుకుంటున్నారు. పిల్లలకు హోంవర్క్‌లో చేదోడు లేదా వంట వంటి కొత్త అభిరుచులను అన్వేషించడం.. ఇలా రోజువారీ జీవితంలో మరింత సృజనాత్మకంగా ఉండాలని 84% మంది ఆశిస్తున్నారు. ఏఐ వినియోగంలో చాలా మంది నిరంతర అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ఏఐని ఎలా ప్రారంభించాలో 68% మందికి తెలియడంలేదు. అందుకు నైపుణ్యం లేదా మార్గదర్శకత్వం లేకపోవడాన్ని 52% మంది ఉదహరిస్తున్నారు. అటువంటి అడ్డంకుల కారణంగా వృత్తిపరమైన లేదా సృజనాత్మక ఆకాంక్షను వదులుకున్నామని 61% మంది చెప్పారు.

### మార్పు తెచ్చిన జెమినై..

తమ ఏఐ ప్లాట్‌ఫామ్ జెమినైని మొదటగా స్వీకరించినవారు ఇప్పటికే గణనీయంగా ప్రయోజనాలను ఆస్వాదిస్తున్నారని గూగుల్ తెలిపింది. దేశంలోని 92% జెమినై వినియోగదారుల విశ్వాసాన్ని ఈ సాధనం మెరుగుపరిచిందని వెల్లడించింది. ముఖ్యంగా జనరేషన్ జెడ్ (94%), విద్యార్థులు (95%), మహిళల్లో (94%) జెమినై అధిక ప్రభావం ఉందని వివరించింది. ఏఐ వినియోగం 93% మంది వినియోగదార్ల ఉత్పాదకతను పెంచిందని తెలిపింది. సృజనాత్మకంగా ఆలోచించడంలో 85% మందికి సహాయపడిందని గూగుల్ వివరించింది.

# కళ తప్పిన బైండ్ల బతుకులు

### దుర్భరంగా బైండ్ల కళాకారుల జీవనం
### ఆలయాల్లో అర్చకులుగా అవకాశం ఇవ్వాలని వేడుకోలు




తొర్రూరు: ఒంటి నిండా రంగు.. గంభీరమైన ఆకారంతో.. ఇలాంటి పాటలు పాడుతూ గ్రామ దేవతలకు పూజలు చేసే కళాకారులే బైండ్ల కళాకారులు. జమిడిక తంత్రిని మునివేళ్లతో మీటుతూ రకరకాల శబ్దాలను పలికిస్తారు. ఒకప్పుడు రాజులకు వినోదాన్ని పంచిన ఈ కళ ప్రజలందరికీ చేరువలో ఉండేది. వంశపారంపర్యంగా వచ్చిన కళను కాపాడుతూ జీవం పోస్తున్నారు.

నేడు జమిడిక నాదం మూగబోయే స్థితికి..

అలాంటి జమిడిక నాదం ప్రస్తుతం మూగబోయే పరిస్థితి కనిపిస్తోంది. పల్లెలు, పట్టణాల్లో డీజేల హోరు పెరగడంతో భవిష్యత్తులో బైండ్ల కళా ప్రదర్శన కనుమరుగయ్యే దుస్థితి నెలకొందని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైండ్ల కళాకారులను



భవానీలు అని కూడా పిలుస్తారు. వీళ్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోనూ ఉన్నారు. వీరి పూజా విధానం కాస్త కష్టంగానే ఉన్నా.. ప్రజలను ఉర్రూతలూగిస్తుంది.

### గ్రామ దేవతలకు పూజలు చేస్తూ..

తెలుగు చరిత్రలో బైండ్ల కులస్తులకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ కళాకారులు మాదిగ కులస్తులకు పూజారులుగా, శక్తి ఆరాధకులుగా పేరొందారు. పూర్వం మాదిగ కులస్తులు జరుపుకొనే శుభకార్యాలకు ముహూర్తాలు పెట్టడమే కాకుండా పెళ్లితంతు జరిపేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. పెళ్లిళ్లు, పండుగలు ఇతర కులాల వారితో చేయించడం వల్ల వారి ఉపాధి దెబ్బ తింది. ప్రస్తుతం వారు వంశానుక్రమంగా సంక్రమించిన గ్రామాలకు వెళ్లి ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ కథలు చెప్పి దేవతలను కొలిచే పూజారులుగా, కళాకారులుగానే మిగిలారు.

### 'జమిడిక' విన్యాసాలు

బైండ్ల కళాకారులు ఉపయోగించే వాయిద్యాన్ని 'జమిడిక' అంటారు. దీన్ని ఇత్తడితో తయారు చేస్తారు. జమిడికతో అనేక రకాల సంగీత ధ్వనులు పలికిస్తారు. పాట వరుసను అనుసరించి లయ మారుస్తుంటారు. కథకుడు కథాగానం చేస్తుంటే.. పక్కనున్న కళాకారులు వంత పాడుతూ జమిడిక వాయిస్తుంటారు. పల్లెల్లో ఎక్కువగా చేసుకునే రేణుకా ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, పోలేరమ్మ పండుగలప్పుడు పసుపు, కుంకుమలతో పట్నాలు వేసి దేవతలను కొలుస్తారు. దేవుళ్లకు బోనాలు సమర్పించిన రాత్రంతా గుడి దగ్గరే ఉంటారు. తెల్లవారుజాము వరకు ఆటపాటలతో దేవతల చరిత్ర చెబుతారు. పరశురాముడు, మాందాత, పోతరాజు, ఎల్లమ్మతో పాటు పలు రకాల వేషధారణలతో ఆకట్టుకుంటారు.

### నేడు ఉపాధి కరువై..

ప్రస్తుతం తెలంగాణలో కథాగానం చేసే బైండ్ల కళాకారులు స్వల్ప సంఖ్యలో ఉన్నారు. ఆయా గ్రామాల్లో పండుగలు జరిగినప్పుడే వీరికి ఉపాధి దొరుకుతోంది. ఏటా కేవలం ఆషాఢం, శ్రావణ మాసాల్లోనే వీరికి ఉపాధి దొరుకుతోంది. మిగతా రోజులు కూలీ పనులు, వేరే వృత్తులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. కొత్త తరం ఈ కళారూపాన్ని నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదు. అక్కడక్కడా కళాకారులు తమ వారసత్వ కళా సంస్కృతిని కొనసాగించాలనే పట్టుదలతో తమ పిల్లలను చదివిస్తూనే




సందర్భాన్ని బట్టి వారికి కథలను నేర్పించే ప్రయత్నం చేస్తున్నారు.

### ప్రభుత్వ చేయూత కోసం..

శక్తి దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ వంటి దేవతల కథలు చెప్పే సంస్కృతి బైండ్ల కళాకారుల నుంచి అనాదిగా వస్తోంది. ఈ ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ధూపదీప నైవేద్య పథకం కింద బైండ్ల కళాకారులను చేర్చి అర్చకులుగా అవకాశమివ్వాలని వారు కోరుతున్నారు. దాంతో పాటు కళనే నమ్ముకుని వయోభారంతో ఇబ్బంది పడుతున్న వారికి.. ప్రభుత్వం ప్రత్యేక పథకాలు వర్తింపజేయాలని, కళాకారుల పింఛన్లు అందించాలని కోరుతున్నారు. భావితరాలకు ఈ కళను పరిచయం చేసేందుకు డాక్యుమెంటేషన్ చేయాలని కళాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.